# ఆం.ప్ర. వికలాంగుల నెట్‌వర్క్

**వికలాంగుల హక్కులు మరియు ఆత్మ గౌరవాలను పరిరక్షిస్తూ పెంపొందించే అంతర్జాతీయ ఒడంబడిక**

**వికలత్వం కలిగిన వ్యక్తుల హక్కుల పై ఒడంబడిక మరియు ఐచ్ఛిక తొలిప్రతి**

**ప్రవేశిక :-**

**1.** ప్రపంచంలోని స్వేచ్ఛ, న్యాయం మరియు శాంతికి పునాది అయినటువంటి, మానవ కుటుంబంలోని సభ్యులందరి యొక్క హక్కులైన, ఆత్మ గౌరవం, విలువ, సమానత్వం మరియు పూర్తి వ్యక్తిగత హక్కులను ఐక్యరాజ్య సమితి గుర్తించి, తన రాజ శాసనంలో చాటించినది. ఆ నైతిక నియమాలను జ్ఞప్తి చేసుకోవాలి.

**2.** మానవ హక్కుల యొక్క, సార్వజనీన ప్రకటనలోనూ మరియు అంతర్జాతీయ నియమాలలోనూ అంగీకరించి ప్రకటించినట్లు ప్రతి ఒక్కరూ అన్ని హక్కులను మరియు స్వేచ్ఛలను ఎటువంటి భేదం లేకుండా పొందాలని ఐక్యరాజ్యసమితి గుర్తించింది.

**3.** వికలత్వం కలిగిన వ్యక్తుల, అన్ని మానవ హక్కుల మరియు మౌలిక స్వేచ్ఛల యొక్క సార్వత్రిక, అవిభాజ్యత మరియు పరస్పరాధారితాలు మరియు వారి అవసరాలను వివక్షారహితంగానూ, సంపూర్ణంగానూ అనుభవించుటకు హామీని కలిగి యుండుటను ఉద్ఘాటించాలి.

వికలత్వాన్ని పరిణామ దృక్పథంతో పరిశీలించాలి. వ్యక్తుల మద్య క్షీణించిన సంబందాలు, ప్రజావైఖరికి సంబందించినటువంటి మరియు పరిసరాల నుండి అవరోధాలు ' వికలత్వానికి' ఫలితాలు ఉన్నాయి. ఇతరులతో సమానంగా వికలత్వం కలిగిన వ్యక్తులు, సంపూర్ణ ప్రతిభతో తమ భాగస్వామ్యాన్ని సంఘంలో చూపడానికి ఇట్టి అవరోధాలు, అడ్డగిస్తున్న వైనాన్ని గుర్తించాలి.

**4.** ఆర్ధిక, సాంఘిక మరియు సాంస్కృతిక హక్కులపై గల అంతర్జాతీయ నియమాన్ని, పౌర రాజకీయ హక్కులపై గల అంతర్జాతీయ నియమాన్ని, జాతిపరంగా గల అన్ని రకాల వివక్షతలను బహిష్కరించడంపై గల అంతర్జాతీయ ఒడంబడికను, స్త్రీలకు వ్యతిరేకంగాగల అన్నిరకాల వివక్షతలను బహిష్కరించడం పైగల అంతర్జాతీయ ఒడంబడికను, హింస మరియు ఇతర క్రూరమైన, అవమానవీయ లేక కించపరచేలా వ్యవహరించడం లేక శిక్షించడాలకు వ్యతిరేకంగాగల ఒడంబడికను, పిల్లల హక్కులపై గల ఒడంబడిక, మరియు వలస పనివారు మరియు వారి కుటుంబాల హక్కులపై గల అంతర్జాతీయ ఒడంబడికలను గుర్తు చేసుకోవాలి.

వికలత్వం వ్యక్తుల సంబందిత చర్యల ప్రపంచ కార్యక్రమం మరియు ' వికలత్వం కలిగిన వ్యక్తుల కొరకు అవకాశాలను సమానం చేయడంపై స్థిర నియమాలు ' వీనియందుగల నైతిక నియమాలు మరియు విధాన మార్గదర్శకత్వాల ప్రాముఖ్యతను గుర్తించాలి. వికలత్వం కలిగిన వ్యక్తుల తదుపరి సమాన అవకాశాలకు, ప్రాంతీయ, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో, విధానాలు, పథకాలు, కార్యక్రమాలు మరియు చర్యల యొక్క రూపకల్పన, అభివృద్ధి మరియు సమీక్షను ప్రేరేపించాలి. సుస్థిర అభివృద్ధి యొక్క తగిన వ్యూహాలలో ముఖ్యమైన భాగంగా , ప్రధాన స్రవంతి యొక్క వికలత్వ సమస్యల ప్రాముఖ్యాన్ని స్వీకరించాలి.

**6.** ఏ వ్యక్తినైనా వికలత్వ ప్రాతిపదికన వివక్షకు గురిచేస్తే, అది మానవుని ఆత్మగౌరవం మరియు విలువలను తిరస్కరించినట్లుగా, గుర్తించబడాలి.

**7.** వికలత్వం కలిగిన వ్యక్తులలోని / వ్యక్తుల యొక్క వైవిధ్యాన్ని గౌరవించాలి.

**8.** మరింత అత్యవసర మద్దతు అవసరమయిన వారితో సహా, వికలత్వం కలిగిన వ్యక్తులందరి, మానవ హక్కులను, రక్షిస్తూ పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తించాలి.

**9.** వికలత్వం కలిగిన వ్యక్తులు, సంఘంలో సమాన సభ్యులుగా వ్యవహరించడంలో వారు నిరంతరంగా అవరోధాలను ఎదుర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా వారి మానవ హక్కులు ఉల్లంఘించబడుతున్నాయి. ఇటువంటి వివిధ సాధకాలు మరియు యత్నాలను తిరస్కరించేందుకు ఉత్సాహించాలి.

**10.** ప్రతి దేశంలో ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలోని, వికలత్వం కలిగిన వ్యక్తుల జీవనప్రమాణాలను మెరుగుపరిచేందుకు గల అంతర్జాతీయ సహకార ఆవశ్యకతను గుర్తించాలి.

**11.** వికలత్వం కలిగిన వ్యక్తుల యొక్క సమాజవైవిధ్యం మరియు అందరూ చక్కగా జీవించడానికి బహిర్గతం మరియు సమర్ధవంతం అయినటువంటి వారి విలువైన సేవల గుర్తింపు యొక్క ప్రాముఖ్యతను విశిష్టంగా భావించాలి. వికలత్వం కలిగిన వ్యక్తులు తమ మానవ హక్కులు మరియు మౌలిక స్వేచ్ఛ ల సంపూర్ణ అనుభవాన్ని పెంపొందించాలి. సంఘం తన మానవ, సాంఘిక మరియు సంబందితాలను వికలత్వం కలిగిన వ్యక్తుల యొక్క విస్తృత పరచబడిన వారి బుద్ధి కుశలత పూర్తి భాగస్వామ్య ఫలితంగా దిద్దుకొనవచ్చు.

**12.** వికలత్వం కలిగిన వ్యక్తుల తమ స్వీయ ఎంపికలను చేసుకొనే స్వేచ్ఛతో సహా వారి సాధికారత మరియు స్వాతంత్రాల చేత, వారి ప్రాముఖ్యాన్ని గుర్తించాలి.

**13.** వికలత్వం కలిగిన వ్యక్తులకు విదానాలు, కార్యక్రమాలు గురించి నిర్ణయ తయారీ ప్రక్రియలో వారికి ప్రత్యేకంగా సంబంధించిన వాటితో సహా, చురుకుగా పాల్గొనే అవకాశం తప్పక కల్పించాలి.

**14.** క్లిష్ట పరిస్దితులను ఎదుర్కొంటున్న వికలత్వం కలిగిన వ్యక్తుల గురించి ఆసక్తి కనబరచాలి. జాతి, వర్ణ, లింగ భాష, మతము రాజకీయం లేక మరి ఇతర భావంతో, జాతీయత , సంస్కృతి, స్ధానికత లేక సాంఘిక మూలాల, ఆస్ది, పుట్టుక వయస్సు లేక ఇతర స్దితులు మొదలైన వాటి ప్రాతిపదికన, బహువిధాలుగా లేక శృతిమించిన విధంగా వివక్షకు గురవుతు, క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నటువంటి వికలత్వం కలిగిన వ్యక్తుల గురించి ఆలోచించాలి.

**15.** వికలత్వం కలిగిన మహిళలు మరియు బాలికలు ఇంటా బయటా, హింస, గాయపరచబడటం లేక దూషింపబడటం, నిర్లక్ష్యం చేయబడటం లేక నిర్లక్ష్యపూరిత ప్రవర్తనకు గురవటం, క్రూర ప్రవర్తనకు గురవటం లేక శ్రమ దోపిడికి గురవడం మొదలగు వాని వలన వారు, తరచు తీవ్ర బాధలను పొందుచున్నారని గ్రహించాలి.

**16.** వికలత్వం కలిగిన పిల్లలు, ఇతర పిల్లలతో సమానంగా అన్ని మానవ హక్కులను మరియు మౌలిక స్వేచ్ఛలను, సంపూర్ణంగా అనుభవించగలగాలని గుర్తించాలి. ఆ దిశగా పిల్లల హక్కులపై ఒడంబడికలోని సభ్యరాజ్యాలచే స్వీకరింపబడిన, భాద్యతలను గుర్తుచేసుకోవాలి.

**17.** వికలత్వం కలిగిన వ్యక్తులచే, మానవ హక్కులను మరియు మౌలిక స్వేచ్ఛలను సంపూర్ణంగా అనుభవించేలా చేయడాన్ని పెంపొందించడానికి చేసే అన్ని ప్రయత్నాలలో, లింగపరమైన దృక్పధాన్ని మేళవించు అవసరాన్ని గ్రహించాలి.

**18.** వికలత్వం కలిగిన వ్యక్తులలో అత్యధికులు, పేదరికంలో జీవిస్తున్నారన్న సత్యాన్ని దీప్తీకరించాలి. దీనిని పరిగణించడంలో, వికలత్వం కలిగిన వ్యక్తులపై పేదరికం యొక్క ప్రతికూల ప్రభావాన్ని ప్రస్తావించాల్సిన విశేషమైన అవసరాన్ని గుర్తించాలి.

**19.** యుద్ధముంలందు లేక యుద్ధకాంక్షగల దేశములందు, ఆయుధ ఘర్షణలు మరియు ప్రాకృతిక విధ్వంసాలు సంభవించడం వలన, వికలత్వాలు అమితంగా పెరుగుతున్నాయి. వికలత్వం కలిగిన వ్యక్తుల మానవ హక్కుల యెడల దృష్టిసారించాలి.

**20.** ఐక్యరాజ్య సమితి యొక్క రాజశాసనము కలిగియున్న నైతిక సూత్రాలు మరియు ఉద్దేశాల యొక్క గౌరవ ప్రాతిపదికన, శాంతి భద్రతల పరిస్థితులను అర్ధంచేసుకోవాలి. వికలత్వం కలిగిన వ్యక్తుల పూర్తి భద్రత కొరకు మరీ ముఖ్యంగా, సాయుధ ఘర్షనలు మరియు విదేశీ దురాక్రమణల సందర్భంలో, అనువర్తింపతగిన మానవ హక్కుల వినియోగం తప్పనిసరి.

**21.** వికలత్వం వ్యక్తులు , అన్ని మానవ హక్కులను మరియు మౌలిక స్వేచ్ఛలను సంపూర్ణంగా అనుభవించు సామర్ధ్యం కలిగియుండాలి. అందుకు తగిన ఆరోగ్యము, విద్య మరియు సమాచారము, భావ ప్రసారం కొరకు అవసరమైన శారీరక, సాంఘిక , ఆర్ధిక మరియు సాంస్కృతిక వాతావరణాల యొక్క సానుకూలతల ప్రాముఖ్యాన్ని గుర్తించాలి.

**22.** ప్రతి ఒక వ్యక్తి ఇతరుల యెడల మరియు సమాజం యెడల తనకుగల భాద్యతలను గుర్తెరగాలి. ఇది మానవ హక్కులపై అంతర్జాతీయ చట్టప్రవేశిక లో గుర్తించిన హక్కులను పెంపొందించి మరియు వానిని అనుసరించి నడచుకోవడానికి చేసే తీవ్ర ప్రయత్నంలోని, ఒక భాద్యత.

**23.** వికలత్వం కలిగిన వ్యక్తుల హక్కులు మరియు గౌరవాలను పెంపొందించి పరిరక్షించుటకు, ఆవశ్యకమై మరియు వివరణాత్మకమైన అంతర్జాతీయ ఒడంబడికను విశ్వసించాలి. ఇది, వికలత్వం కలిగిన వ్యక్తులకు గల సాంఘిక ప్రతికూల విఘాతాలను నివారించుటకు సాభిప్రాయంగా సహాయపడగలదు. మరియు పౌర, రాజకీయ, ఆర్ధిక, సాంఘిక మరియు సాంస్కృతిక రంగాలలో, వారి భాగస్వామ్యాలను అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందని దేశాలు అన్నింటిలోనూ పెంపొందించగలదు.

**24.** సంఘంలో కుటుంబం అనునది సహజమైన మరియు మౌలికమైన బృందవిభాగమని అది సంఘంచే మరియు రాజ్యం చేత భద్రతను పొందే హక్కును  కలిగియున్నదని విశ్వసించాలి. వికలత్వం కలిగిన వ్యక్తులు వారి హక్కులను పూర్తిగాను, సమానంగానూ అనుభవించుదిశగా, అవసరమైన భద్రత మరియు ఊతములను వికలత్వం కలిగిన వ్యక్తులు మరియు వారి కుటుంబ  సభ్యులు సామర్ధ్యమున్న కుటుంబాల నుండి వితరణగా స్వీకరించాలి.

**తదుపరి వానిని అంగీకరించాలి :-**

**1 వ ప్రకరణం (ఆర్టికల్ ) :- ఉద్దేశ్యము :**

అన్ని మానవ హక్కులు మరియు మౌలికస్వేచ్ఛ లను వికలాంగులందరూ పూర్తిగానూ సమానంగాను అనుభవించేందుకు ప్రోత్సాహాన్ని , భద్రతను ఇవ్వడం మరియు వారిస్వాభిమాన గౌరవాన్ని పెంపొందింపచేయడం ప్రస్తుత ' ఒడంబడిక ' యొక్క ఉద్దేశ్యం.

వికలాంగులనగా ఎవరైతే దీర్ఘకాల శారీరక, మానసిక మరియు మేధోపరమైన / ఇంద్రియ పరమైన లోపాలతో మరియు తద్వారా, వివిద అవాంతరపూరిత సంబందాల వలన పూర్తిగానూ, సమర్ధవంతంగానూ (సమర్దవంతంగానూ) సామాజిక భాగస్వామ్యాన్ని ఇతరులతో సమానంగా నెరపలేనివారు.

**2 వ ప్రకరణం :- నిర్వచనాలు :**

ప్రస్తుత ఒడంబడిక అవసరాల కొరకు ' సమాచార సంబంధం ' అంటే మాటలు మరియు సంజ్ఞాభాషలు, విషయ ప్రదర్శన, బ్రెయిలీ, స్పర్శాధార సమాచార సంబందం పెద్ద అక్షరాలు, వ్రాత, శ్రవణం, (ఇంటర్నెట్ ) లాంటి బహుళ సమాచార వ్యవస్థ లభ్యత, సరళ భాష, చదువరి మానవ పఠకుడు మరియు అందుబాటులోని సమాచార ప్రసారసాంకేతికతతో పాటుగా నాణ్యమైన  - స్వచ్ఛమైన పఠనం, సమాచార ప్రత్యామ్నాయ పద్ధతులు మార్గాలు మరియు విధానాలు. వికలత్వ ప్రాతిపదికన వివక్ష' అనగా రాజకీయ, ఆర్ధిక సాంఘిక సాంస్కృతిక పౌర లేక ఇతరత్రా రంగాలలోని అన్ని మానవ హక్కులు మరియు మౌలిక స్వాతంత్రాలతో ఇతరులతో సమాన ప్రాతిపదికన గుర్తింపును అనుభవించుటను లేక వ్యవహరించడాన్ని బలహీన పరచే లేక నిర్వీర్యపరిచే ఉద్దేశం లేక ప్రభావంతో ' వికలత్వ & ప్రాతిపదికగా చూపేతారతమ్యం, వేర్పాటు లేక నిరోధించడం. సమంజసమైన కనీస వెసులు బాటును తిరస్కరించడంతో సహా అన్ని రకాల వివక్షతలనూ ఇది కలిగివుంటుంది.

"భాష" పలుకు మరియు సంజ్ఞాభాషలు ఇతర రకాల మాటలు లేని భాషలను కలిగిఉంటుంది. 'సమంజసమైన వెసులుబాటు' ఇతరులతో సమాన ప్రాతిపదికన అన్ని మానవహక్కులు మరియు మౌలిక స్వేచ్ఛలను వికలాంగులు అనుభవించు లేక వ్యవహరించేలాగా, నిర్ధిష్ట వ్యవహారంలో అనవసర నిష్పత్తి, సరిపోలని శ్రమలతో కాక అవసరమైన అవసరమైన మరియు సరియైన మార్పు, సర్దుబాట్లను కలిగియుండునది.

**3. వ ప్రకరణం :- సాధారణ సూత్రాలు :**

**ప్రస్తుత ఒడంబడిక యొక్క సూత్రాలు :**

(ఎ) వ్యక్తుల స్వీయ ఐచ్ఛికత మరియు స్వాతంత్రాల సాధన కొరకు, వారి స్వేచ్ఛతో పాటుగా స్వాభిమానం, వ్యక్తి ప్రతిపత్తులకు గౌరవం.

(బి)వివక్ష రహితము.

(సి)సంపూర్ణంగానూ, ప్రభావవంతంగానూ సమాజంలో భాగస్వామ్యం మరియు విలీనత్వం.

(డి) మానవ వైవిధ్యం మరియు మానవత్వాలలో భాగంగా వికలత్వం యొక్క భిన్నత్వాన్ని అంగీకరిస్తూ గౌరవించడం.

(ఇ) అవకాశాలలో సమానత్వం.

(ఎఫ్) సావకాశమైన సౌలభ్యత.

(జి) స్త్రీ పురుషుల మధ్య సమానత్వం.

(హెచ్) వికలత్వం కలిగిన పిల్లల ఎదుగుదల సామర్ధ్యాలకు మరియు వారి గుర్తింపు భద్రతా హక్కులకు గౌరవం.

**4. వ ప్రకరణం :- సాధారణ నియమాలు :-**

**1.** వికలత్వ ప్రాతిపదికన ఎటువంటి వివక్షత లేకుండా వికలత్వం కలిగిన వారందరికీ అన్ని మానవ హక్కులు మరియు మౌలిక స్వేచ్ఛలను పెంపొందించి పూర్తిగా నెరవేర్చేనూచీనీ ఆయా సభ్యదేశాలు భాధ్యత వహించాలి. ఈ దిశగా ప్రభుత్వాలు చేపట్టాల్సినవి.

(ఎ) ప్రస్తుత ఒడంబడికలో గుర్తించిన హక్కుల ఆచరణార్ధం శాసన మరియు పాలనా వ్యవస్థలు మరియు ఇతర సంబందిత విభాగాలు స్వీకరించాలి.

(బి) వికలత్వం కలిగిన వ్యక్తులకు వ్యతిరేకంగా, వివక్షతను కలుగచేస్తూ అమలులో నున్న నియమాలు, విదానాలు, సంప్రదాయాలు మరియు ఆచరణలను సవరించడానికి లేక రద్దు చేయడానికి శాసనాలతో సహా తగిన చర్యలన్నీ తీసుకోవాలి.

(సి) అన్ని విధాన నిర్ణయాలలో మరియు కార్యక్రమాలలో వికలత్వం కలిగిన వ్యక్తుల యొక్క మానవ హక్కు పెంపుదలను మరియు రక్షణను పరిగణనలోకి తీసుకోవాలి.

(డి) ప్రజాపాలన వ్యవస్థలు మరియు సంస్థల చట్టాలు ప్రస్తుత ఒడంబడికకు అనుగుణమైనవని నిర్ధారించుకోవడంతో పాటుగా అందులోని ప్రస్తుత ఒడంబడికకు ఒసగని ఏ చట్టానైనా లేక ఆచరణనైనా స్వీకరించడాన్ని నిరోధించాలి.

(ఇ) ఏ వ్యక్తిచేత గాని, ఏదైనా సంస్థ లేక వ్యక్తిగత వ్యవహారాల చేత కానీ వికలత్వ ప్రాతిపదికగా ప్రదర్శింపబడే వివక్షతను తొలగించుటకు తగిన చర్యలన్నీ తీసుకోవాలి.

(ఎఫ్) క్రింది విషయాల యొక్క పరిశోధన, అబివృద్ధి, లభ్యత మరియు వినియోగాలను పెంపొందిస్తూ వాని యెడల బాధ్యత స్వీకరించాలి.

**1)** సార్వత్రిక నిర్మాణ రూపంలోని వస్తువులు, సేవలు, పరికరాలు మరియు సౌకర్యాలు వికలత్వం కలిగిన వ్యక్తుల ప్రత్యేక అవసరాలకనుగుణంగా ఉండాలి. అలా లేనపుడు తక్కువ ఖర్చుతో వారి అవసరాలకు అనుగుణంగా మార్చుకొనేందుకు వీలుగా సార్వత్రికంగా వాటి నిర్మాణ రూపాలు పెంపొందేలా ప్రమాణాలు మరియు నిర్దేశనల బాధ్యులు చర్యలు తీసుకోవాలి.

**(2)** వికలత్వం కలిగిన వ్యక్తులకు అనుగుణమైన నవీన సాంకేతికతో పాటుగా సమాచార, సంబందాల సాంకేతికతలు, చలన సహాయకాలు, ఉపకరణాలు మరియు సహాయ సాంకేతికతల విషయంలో సావకాశంతో కూడిన సాంకేతికతల సౌలభ్యాన్ని వీరికి ప్రాదాన్యతనిస్తూ అందించాలి.

(జి) నవీన సాంకేతికతలతో పాటుగా చలన సహాయకాలు, ఉపకరణాలు, సహాయ సాంకేతికతల గురించి వికలత్వం కలిగిన వ్యక్తులకు సావకాశమైన సమాచారాన్ని అందించాలి. అలాగే ఇతర రకాలైన సహకారాలు, సహాయక సేవలు మరియు సౌకర్యాల గూర్చి కూడా తెలియజేయాలి.

(హెచ్) ఈ ఒడంబడికలో గుర్తించిన హక్కుల విషయంలో వికలత్వం కలిగిన వ్యక్తులతో పనిచేసే సిబ్బంది మరియు వృత్తినిపుణులకు శిక్షణలను పెంపొందిస్తూ తద్వారా వారి హక్కులచే హామీ పొందిన సేవలు మరియు సహాయకాలు చక్కగా అందించవచ్చు.

2. అంతర్జాతీయ న్యాయం ప్రకారం తక్షణం వర్తింపచేయాల్సినవైన, ప్రస్తుత ఒడంబడికలోని వికలత్వం కలిగిన వ్యక్తుల యెడల వ్యతిరేకత లేకుండా మరియు అంతర్జాతీయ సహకార నియమాలకు లోబడి ఈ హక్కులు పూర్తిగా నెరవేరేలా స్థిరంగా సాధించే దృక్పథంతో ప్రతిదేశమూ /తనకు అందుబాటులోని గరిష్ట వనరులతో అవసరమైనచోట ఆర్ధిక, సాంఘిక, సాంస్కృతిక హక్కుల గౌరవానికి తగు చర్యలకై భాధ్యత వహించాలి.

3. ప్రస్తుత ఒడంబడిక అమలుకు శాసన మరియు విదానాల అభివృద్ధి అమలులో మరియు వికలత్వం కలిగిన వ్యక్తులకు సంబందించిన ఇతర నిర్ణయాల ప్రక్రియలో ప్రభుత్వాలు/దేశాలు వికలత్వం కలిగిన పిల్లలతో సహా వికలత్వం కలిగిన చురుకైన వ్యక్తులను వారి ప్రాతినిద్య సంస్థల ద్వారా సంప్రదించే చొరవచూపాలి.

4. వికలత్వం కలిగిన వ్యక్తుల హక్కులు నెరవేర్చడానికి మిక్కిలి సహాయకాలు అయివుండి దేశీయంగా లేక అంతర్జాతీయంగా అమలులోవున్న చట్టాలను ప్రస్తుత ఒడంబడిక ఎటువంటి షరతులతోనూ ప్రబావితం చేయదు. ఏదేశమైనా / ప్రభుత్వమైనా ప్రస్థుత ఒడంబడిక ఎటువంటి షరతులతోనూ ప్రభావితం చేయదు. ఏ దేశమైనా/ ప్రభుత్వమైనా ప్రస్తుత ఒడంబడిక కొరకు గుర్తించినటువంటి లేక అమలు చేస్తున్నటువంటి ప్రాథమిక మానవహక్కులలో దేనిపైనా తక్కువ భావము కానీ / నిరోధకముకానీ/ వ్యతిరేకత కానీ ఉండకూడదు. నియమం, సాంప్రదాయం, ఒప్పందాలు లేక చట్టప్రకారం అనేసాకుతో చూపే వ్యతిరేకతలను ప్రస్తుత ఒడంబడిక గుర్తించదు లేక పరిమిత స్థాయికే గుర్తిస్తుంది.

5. ప్రస్తుత ఒడంబడిక యొక్క నిబంధనలు ఎటువంటి మినహాయింపులు, హద్దులు లేకుండా సమాఖ్య దేశాలలోని అన్ని ప్రాంతాలకు విస్తరించాలి.

## 5 వ ప్రకరణం :- సమానత్వం - వివక్షారహితం :

1. చట్ట ప్రకారము మరియు దాని పరిధిలో వ్యక్తులందరూ సమానము మరియు చట్టం యొక్క రక్షణను లబ్ధిని సమానంగానూ, వివక్షారహితంగానూ పొందడానికి వారు హక్కును కలిగియున్నారు.

2. సభ్యరాజ్యాలు వికలత్వం ప్రాతిపదికన వున్నటువంటి అన్ని వివక్షతలను నిషేదిస్తూ అన్ని రకాల వివక్షతలకూ వ్యతిరేకంగా వికలత్వం కలిగిన వ్యక్తుల సమాన మరియు ప్రభావవంతమైన న్యాయపరిరక్షణకు పూచీనివ్వాలి.

3. సమానత్వాన్ని పెంపొందిస్తూ వివక్షతను తొలగించే క్రమంలో సహేతుకమైన సావకాశం లభించేందుకు ప్రభుత్వాలు/ దేశాలు తగిన అన్ని చర్యలు తీసుకోవాలి.

4. వికలత్వం కలిగిన వ్యక్తుల ఆచరణాత్మక సమానత్వాన్ని సాధించేందుకు లేక వేగిరపరచేందుకు అవసరమైన నిర్దుష్ట చర్యలు (ప్రస్తుత ఒడంబడిక నియమాల క్రింద వివక్షను అనుమతించరాదు)

## 6 వ ప్రకరణం :- వికలత్వం కలిగిన మహిళలు :

1. వికలత్వం కలిగిన మహిళలు మరియు బాలికల విషయంలో వారిని బహుళ వివక్షకు గురయ్యేవారిగా సభ్యరాజ్యాలు గుర్తిస్తూ ఈ దృక్పదంతో వారి మౌలిక స్వేచ్చలను మరియు మానవ హక్కులన్నింటినీ, పూర్తిగానూ, సమానంగానూ వారు అనభవించేందుకు తగిన చర్యలను తీసుకోవాలి.

2. ప్రస్తుత ఒడంబడికలో సిద్ధపరచబడిన మానవహక్కులు, మౌళిక స్వేఛ్ఛల ఆచరణ మరియు అనుభవాలతో మహిళలకు భరోసానిమిత్తం వారిని పూర్తిగా అభివృద్ధి పరచడానికి ముందడుగుగా నుంచడానికి మరియు సాధికారవంతం చేయడానికి తగిన చర్యలన్నింటినీ సభ్యరాజ్యాలు పూనుకోవాలి/ తీసుకోవాలి.

**<u>7వ ప్రకరణం :- వికలత్వం కలిగిన పిల్లలు :</u>**

1. ఇతర పిల్లలతో సమాన ప్రాతిపదికన వికలత్వం కలిగిన పిల్లలు అన్నిమానవ హక్కులు మరియు మౌళిక స్వేఛ్ఛలను పూర్తిగా అనుభవించుటకు అవసరమైన చర్యలన్నింటి ప్రభుత్వాలు /దేశాలు తీసుకోవాలి.
2. వికలత్వం కలిగిన పిల్లలకు సంబందించిన చర్యలన్నింటిలో వారికత్యంత ప్రయోజనకరమైన అంశాలనే మౌలికమైనవిగా గుర్తించాలి.
3. వికలత్వం కలిగిన పిల్లలు తమను ప్రభావితం చేసే అన్ని విషయాలపై స్వేఛ్ఛగా తమ దృక్పధాన్ని వ్యక్తపరిచే హక్కును కలిగిఉండేలా ప్రభుత్వాలు/దేశాలు శ్రద్ధ వహించాలి. వారి పరిణితి మరియు వయస్సులకు అనుగుణంగా వారి ధృక్పదాలకు తగిన గౌరవమివ్వాలి. ఆ హక్కుల సాధనకుగానూ, వారి వయస్సు వికలత్వాలకు తగిన సహాయాన్ని సమకూర్చాలి.

**<u>8వ ప్రకరణం :- అవగాహన పెంపుదల :</u>**

1. సభ్యరాజ్యాలు క్రింది వాని యెడల ప్రభావవంతమైన తగిన చర్యలను వెంటనే చేపట్టాలి.
(ఎ) వికలత్వం కలిగిన వ్యక్తుల యెడల గౌరవంతో, వారి స్వాభిమానాన్ని మరియు హక్కులను కాపాడటంలో వారి కుటుంబంతో సహా సమాజమంతటా అవగాహన పెంపొందించాలి.
(బి) వికలత్వం కలిగిన వ్యక్తుల లింగం మరియు వయస్సులతో సహా, వారి జీవితాలలోని అన్ని పార్శ్వాల యెడల నిర్హేతుకమైన అసహ్యం, హానికర ప్రవర్తన మరియు వారిపై స్థిర వ్యతిరేకతల పై పోరాడాలి.
(సి) వికలత్వం కలిగిన వ్యక్తుల సామర్ధ్యాలు మరియు భాగస్వామ్యాల యొక్క అవగాహన పెంపొందించాలి.

**2. ఈ లక్ష్యాల సాధనకు తీసుకోవలసిన చర్యలు :-**

(ఎ) ప్రజా చైతన్య ఉద్యమాలను ప్రభావవంతంగా ప్రారంభించాలి మరియు నిర్వహించాలి. అవి క్రింది విధంగా ఉండాలి.
1) వికలత్వం కలిగిన వ్యక్తుల హక్కులపై ఆధరణను పెంచిపోషించాలి.
2) వికలత్వం కలిగిన వ్యక్తులపై సానుకూల దృక్పధాన్ని మరియు ఘనమైన సామాజిక చైతన్యము పెంపొందించాలి.
3) కార్య క్షేత్రాలు మరియు ఉద్యోగితా క్షేత్రాలలో వికలత్వం కలిగిన వ్యక్తులయొక్క ప్రతిభ, నైపుణ్యాలు సామర్ధ్యాలు మరియు వారివంతు సేవలు గుర్తింపును పెంపొందించాలి.
(బి) పిల్లలందరికీ బాల్యం నుండి మరియు విద్యావిధానంలోని అన్ని స్థాయిలలోనూ, వికలత్వం కలిగిన వ్యక్తుల యొక్క హక్కులపై గౌరవ వైఖరిని పెంపొందించాలి.
(సి) ప్రస్తుత ఒడంబడిక ఉద్దేశానికి అనుగుణంగానే వికలత్వం కలిగిన వ్యక్తుల చిత్రణను అనుసరించేలాగా అన్ని ప్రసార సాధనాలను ప్రోత్సహించాలి.
(డి) వికలత్వం కలిగిన వ్యక్తుల మరియు వారి హక్కుల గౌరవార్ధం, చైతన్య శిక్షణ కార్యక్రమాలను, పెంపొందించాలి.

**<u>9 వ ప్రకరణం :- సావకాశము :</u>**

1. వికలత్వం కలిగిన వ్యక్తులు స్వతంత్రంగా జీవించుటకు మరియు జీవితం యొక్క అన్ని కోణాల్లో పాలుపంచుకోవడానికి శక్తినివ్వాలి. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలు రెండింటిలోనూ ప్రజలకు సమకూరిన లేక లభిస్తున్న భౌతిక పరిసరాలు, రవాణా, సమాచార మరియు సమాచార సంబంధాల సాంకేతికతలు, విదానాలతో పాటుగా సమాచార, సమాచార

సంబందాలు మరియు ఇతర సౌకర్యాలు, సేవలు వికలత్వం కలిగిన వ్యక్తులకు ఇతరులతో సమాన ప్రాతిపదికన సావకాశం లభించేలాగా సభ్యరాజ్యాలు తగిన చర్యలు తీసుకోవాలి. సావకాశాల యెడల అభ్యంతరాలను, నిరోధకాలను గుర్తించి తొలగించుటకు మరి ఇతర విషయాలకు కూడా ఈ చర్యలు సాయపడాలి.

(ఎ) పాఠశాలలు, గృహాలు, వైద్యసౌకర్యాలు మరియు పనిచేసే స్థలాలతో సహా భవనాలు, రహదారులు రవాణా మరి ఇతర అంతర్గత మరియు బహిర్గత ప్రదేశాలలోని సౌకర్యాలు.

(బి) ఎలక్ట్రానిక్ పరిజ్ఞాన మరియు అత్యవసర సేవలతో సహా సమాచార, ప్రసారాలు మరితర సేవలు.

**2. సభ్యరాజ్యాలు తీసుకోవాల్సిన చర్యలు**

(ఎ) ప్రజలకు సమకూరిన లేక లభ్యమవుతున్న సౌకర్యాలు మరియు సేవల సౌలభ్యం కొరకు కనీస ప్రమాణాలు మరియు మార్గదర్శకాలను వృద్ధిచేసే ప్రచారం పర్యవేక్షణ చేయాలి.

(బి) ప్రభుత్వేతరంగా / సొంతంగా ప్రజలకు సేవలు, సౌకర్యాలు కల్పించేవారు, వికలత్వం కలిగిన వ్యక్తులకు సదరు సౌకర్యాలు, సేవలు (అందేలా చూడాలి). వారి సానుకూలతకు తగిన అన్ని కోణాలలో అందేలా పరిగణనలోకి తీసుకొనేలా చూడాలి.

(సి) వికలత్వం కలిగిన వ్యక్తుల సానుకూలత విషయంలోని సమస్యల యెడల పనిచేసేవారికి శిక్షణ ఇవ్వాలి.

(డి) సార్వజనీన ఉపయోగంలోని భవనాలు, సౌకర్యాల యందలి సూచనలూ, సమాచారాలు సులభంగా చదువగలిగేలా, గ్రహించగలిగేలా చిహ్నాలు, మరియు బ్రెయిలీ భాషలోనూ ఉండాలి.

(ఇ) సార్వజనీన ఉపయోగంలోని భవనాలు, సౌకర్యాలలోని సావకాశం కొరకు దారి చూపువారు. పఠన సహాయకులు మరియు సంజ్ఞాభాష సహకార నిపుణులతో సహా సహాయకులు మధ్యవర్తులను సమకూర్చాలి.

(ఎఫ్) వికలత్వం కలిగిన వ్యక్తుల సమాచార సౌలభ్యత కొరకు తగిన ఇతర సహాయకాలను పెంపొందించాలి.

(జి) వికలత్వం కలిగిన వ్యక్తులకు ఇంటర్నెట్ తో సహా కొత్త సమాచార సంబంధ సాంకేతిక మరియు విధానాల సౌలభ్యాన్ని పెంపొందించాలి.

(హెచ్) సావకాశమైన సమాచార మరియు సమాచార సంబంధ సాంకేతికతల మరియు విధానాల నిర్మాణ రూపం అభివృద్ధి ఉత్పత్తి మరియు పంపిణీలను వాటి ప్రారంభదశ నుండే పెంపొందించాలి. తద్వారా ఈ సాంకేతికతలు విదానాలు తక్కువ ధరకే లభిస్తాయి.

**<u>10 వ ప్రకరణం :- జీవించే హక్కు :</u>**

ప్రతి మానవునికీ స్వభావికమైన జీవించే హక్కును పునరుద్ఘాటిస్తూ, వికలత్వం కలిగిన వ్యక్తులు ఇతరులతో సమాన ప్రాతిపదికన ఈ హక్కును ప్రభావవంతంగా అనుభవించుటకు, సభ్యరాజ్యాలు అవసరమైన అన్ని చర్యలనూ తీసుకోవాలి.

**<u>11 వ ప్రకరణం :- ఆపద సందర్భాలు మరియు మానవీయ అత్యవసరాలు :</u>**

సాయుధ ఘర్షణ, మానవీయ అత్యవసరాలు, ప్రకృతి విపత్తులతోపాటు ప్రమాదకర పరిస్థితులలో అంతర్జాతీయ మానవీయ చట్టం, అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలతో సహా అంతర్జాతీయ చట్టం క్రింద, వికలత్వం కలిగిన వ్యక్తులకు గల హక్కుల ప్రాతిపదికన రక్షణ మరియు భద్రతల కొరకు, సభ్యరాజ్యాలు తప్పనిసరి చర్యలన్నీ చేపట్టాలి.

**<u>12 వ ప్రకరణం :- చట్టం ముందుసమాన గుర్తింపు :</u>**

1. వికలత్వం కలిగిన వ్యక్తులు చట్టప్రకారం అన్నిచోట్ల వ్యక్తులుగా గుర్తింపబడే హక్కును కలిగి ఉన్నారని సభ్యరాజ్యాలు ఉద్ఘాటించాలి.

2. వికలత్వం కలిగిన వ్యక్తులు ఇతరులతో సమాన ప్రాతిపదికన జీవితంలోని సంధర్భాలలోనూ న్యాయాన్ని అనుభవించాలని సభ్యరాజ్యాలు గుర్తించాలి.
3. వికలత్వం కలిగిన వ్యక్తులు తమ న్యాయలభ్యతలకై వ్యవహరించడంలో అవసరమయ్యే మద్దతు కొరకు వారికి సౌలభ్యతను సమకూర్చడానికి సభ్యరాజ్యాలు తగిన చర్యలు చేపట్టాలి.
4. అంతర్జాతీయ మానవహక్కుల చట్టం ప్రకారం న్యాయదుర్వినియోగాన్ని నిరోధించుటకుగానూ తగినటువంటి మరియు ప్రభావవంతమైన రక్షణ ఏర్పాట్ల కొరకు, న్యాయసామర్థ్య కలాపాలకు సంబంధించిన అన్ని చర్యలనూ సభ్యరాజ్యాలు చేపట్టాలి. అట్టి రక్షణలు న్యాయసామర్థ్య కార్యకలాపాలకు సంబంధించిన చర్యలైనటువంటి హక్కుల గౌరవం, వ్యక్తి సామర్థ్యం  మరియు అభిరుచులు, ప్రయోజనాలు మరియు అమిత ప్రాభల్యాల ఘర్షణలేని వ్యక్తుల పరిస్థితులకు సరిపోలిన మరియు సరియైనవి, సాధ్యమైనంత తక్కువ కాలంలో ఆచరించగలిగినవి, క్రమమైన తగిన విషయ పునశ్చరణ మరియు స్వతంత్ర నిష్పాక్షికమైన న్యాయ లేక అధికారిక విభాగములను కలిగివుండునట్లు చూడాలి. ఈరక్షణలు వ్యక్తుల ఆసక్తి మరియు హక్కులను ప్రభావితం చేసిన చర్యలకు సరిపడిన మోతాదులోనే ఉండాలి.
5. ఈ విభాగం కలిగియున్న విషయం ప్రకారం, సభ్యరాజ్యాల వికలత్వం కలిగిన వ్యక్తుల స్వంత లేక సంక్రమించిన ఆస్థి, స్వంత ఆర్థిక వ్యవహారాలను నెరుపుకోవడం మరియు బ్యాంకు రుణాలు, తనఖాలు మరి ఇతర రకాల ఆర్థిక రుణాలలో సమాన హక్కుల కొరకు, తగినటువంటి మరియు ప్రభావవంతమైన చర్యలను తీసుకోవాలి మరియు వికలత్వం కలిగిన వ్యక్తుల ఆస్తులు అన్యాయంగా హరించుకుపోయి వారు ఆర్థికంగా చితికి పోకుండా చూడాలి.

## 13 వ ప్రకరణం :- న్యాయానికి అవకాశం :

1. సరియగు విధానం, వయస్సు తగు సర్దుబాటులతో పాటు న్యాయం కొరకు వికలత్వం కలిగిన వ్యక్తులకు ఇతరులతో సమాన ప్రాతిపదికన ప్రభావవంతమైప అవకాశం ఉండేలా సభ్యరాజ్యాలు చూడాలి. ఈ క్రమంలో సాక్షులుగా మొదలుకొని పరిశోదన మరిఇతర ప్రాథమిక దశలతో సహా న్యాయపరమైన అన్ని చట్టకార్యాలలో ప్రత్యేక మరియు పరోక్ష భాగస్వామ్యులుగా వారి ప్రభావవంతమైన పాత్రకు వీలుకల్పించాలి.
2. ఈ క్రమంలో వికలత్వం కలిగిన వ్యక్తులకు న్యాయం కొరకు, ప్రభావవంతమైన అవకాశానికి పూచీ,  సిబ్బందికి, సభ్యరాజ్యాలు తగు శిక్షణను పెంపొందించాలి.

## 14 వ ప్రకరణం :- వ్యక్తియొక్క స్వేచ్ఛ మరియు భద్రత :

1. వికలత్వం కలిగిన వ్యక్తుల, ఇతరులతో సమాన ప్రాతిపదికలకు సభ్యరాజ్యాలు పూచీ వహించవలసినవి.
(ఎ) వ్యక్తి స్వేచ్ఛ మరియు భద్రతలను అనుభవించే హక్కు
వారు అన్యాయంగానూ లేక ఏకపక్షంగానో తమ స్వేచ్ఛను చట్టానికి అనుగుణమైనటువంటి స్వేచ్ఛాహరణము జరగకుండా మరియు కోల్పోయిన స్వేచ్ఛకు న్యాయం పొందలేని వ్యవహారం జరగకుండా.
2. వికలత్వం కలిగిన వ్యక్తులు, ఇతరులతో సమాన ప్రాతిపదిక మరియు అంతర్జాతీయ మానవ హక్కుల  చట్ట ప్రకారంవున్న హామీలపై తమకు గల హక్కులు మొదలగు ఏవిధమైన వ్యవహారంలోనైనా, వారు తమ స్వేచ్ఛను కోల్పోతే వారికి ఈ వ్యవహారంలో సభ్యరాజ్యాలు సహేతుకమైన సావకాశం కల్పించడంతో పాటుగా ప్రస్తుత ఒడంబడిక యొక్క లక్ష్యాలు మరియు సూత్రాలకు అవి అనుగుణమైనవేనని హామీగా ఉండాలి.

## 15వ ప్రకరణం :- బాధింపబడటం లేక క్రూరత్వం, అమానుషత్వం లేక చులకనచేయటం లేక శిక్షల నుండి స్వేచ్ఛ :

1. బాధింపబడటం లేక క్రూరత్వం, అమానుషత్వం లేక చులకనచేయబడటం లేక శిక్షలకు ఎవ్వరూ గురికాకూడదు. ముఖ్యంగా అతడు లేక ఆమె/ స్త్రీ లేక పురుషుడు తన స్వతంత్రేచ్ఛ లేకుండా, వైద్యలేక శాస్త్ర పరిశోధనలకు

గురికాకూడదు.

2. వికలత్వం కలిగిన వ్యక్తులు ఇతరులతో సమాన ప్రాతిపదకన బాధింపబడటం లేక క్రూరత్వం అమానుషత్వం లేక చులకన చేయబడటం లేక శిక్షలకు గురికాకుండా, సభ్యరాజ్యాలు ప్రభావవంతంగా శాసనపరమైన, పరిపాలనా పరమైన, న్యాయపరమైన మరియు ఇతర విధాలుగానూ అన్ని చర్యలూ చేపట్టాలి.

**16 వ ప్రకరణం :- దోపిడి, హింస మరియు దూషణల నుండి స్వేచ్ఛ :**

1. వికలత్వం కలిగిన వ్యక్తులు లింగవివక్షతతో సహా, ఇంటా బయటా ఎటువంటి దోపిడీ, హింస మరియు దూషణలకు గురి కాకుండా రక్షించడానికి సభ్యరాజ్యాలు శాసన, పరిపాలన, సాంఘిక, విద్యాపరమైన మరిఇతర చర్యలన్నీ తీసుకోవాలి.

2. సభ్యరాజ్యాలు అన్ని రకాల దోపిడీ, హింస మరియు దూషణలను నిరోధిచడానికి కూడా సంభవాత్మకంగానూ మరి ఇతర పద్ధతులతోనూ, లింగము మరియు వయస్సులకు సరిపడు తగిన సహాయకాల చేతనూ తగిన చర్యలన్నింటినీ తీసుకోవాలి. వికలత్వం కలిగిన వ్యక్తులకు వారి కుటుంబాలకు మరియు వారి సంరక్షకులకు దోపిడీ, హింస మరియు దూషణలను తప్పించుకోవడం గుర్తించడం మరియు సమాఖ్యంగా పిర్యాదు చేయడాన్ని గురించిన సమాచారం మరియు అవగాహననివ్వడం ద్వారా వారికి మద్దతునివ్వాలి. సభ్యరాజ్యాలు భద్రతా సేవలను వయస్సు, లింగము మరియు వికలత్వాలకు తగినట్లు వివేకవంతంగా వుండేలా చూడాలి.

3. అన్ని రకాల దోపిడి, హింస మరియు దూషణలను సంభవించకుండా నిరోధించే క్రమంలో సభ్యరాజ్యాలు వికలత్వం కలిగిన వ్యక్తుల సేవార్థం రూపుదిద్దబడిన అన్ని సౌకర్యాలు మరియు కార్యక్రమాలు స్వతంత్ర అధికారులచేత ప్రభావవంతంగా పర్యవేక్షించబడి ఉండేలా చూడాలి.

4. ఏ విధమైన దోపిడి, హింస లేక దూషణలకైనా గురైనటువంటి వికలత్వం కలిగిన వ్యక్తుల శారీరక అవగాహన మరియు మానసికపరమైన స్వస్థత, పునరావాసము మరియు సాంఘిక పునః సమాగాలు పెంపొందేలా భద్రతా సేవల సావకాశాలతో సహా సభ్యరాజ్యాలు తగిన చర్యలన్నీ తీసుకోవాలి. లింగము మరియు వయస్సుల ప్రత్యేకించిన అవసరాలను పరిగణనలోకి తీసుకుంటూ ఆరోగ్యం, సంక్షేమం, ఆత్మాభిమానం, గౌరవం మరియు వ్యక్తి సాతంత్రాలను పెంచిపోషించే వాతావరణంలో ఇట్టి స్వస్థత మరియు పునఃసమాగాలు ఉండాలి.

5. స్త్రీలు మరియు పిల్లల యెడల ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించే ప్రభావవంతమైన శాసన మరియు విధానాల లో వికలత్వం కలిగిన వ్యక్తులకు వ్యతిరేకంగా జరిగే దోపిడి, హింస మరియు దూషణల యొక్క దృష్టాంతాలను గుర్తించడానికి, పరిశోధించడానికి మరియు తగిన చోట విచారించడానికి సభ్యరాజ్యాలు స్థానం కల్పించాలి.

**17 వ ప్రకరణం :- వ్యక్తి యొక్క పరిపూర్ణత కాపాడబడటం :**

ఇతరులతో సమాన ప్రాతిపదికన వికలత్వం కలిగిన వ్యక్తులలోని ప్రతి స్త్రీ లేక పురుషుడు తమ యొక్క శారీరక మరియు మానసిక పరిపూర్ణత్వానికి, గౌరవాన్ని హక్కుగా కలిగియున్నారు.

**18 వ ప్రకరణం :- జాతీయత మరియు ప్రవాసాలకు స్వేచ్ఛ :**

1. ఇతరులతో సమాన ప్రాతిపదికన, వికలత్వం కలిగిన వ్యక్తులు తమ జాతీయతను మరియు నివాసాన్ని ఎంచుకునే స్వేచ్ఛ కొరకు ఉద్యమించే హక్కులను సభ్యరాజ్యాలు గుర్తించాలి. వికలత్వం కలిగిన వ్యక్తుల యొక్క మరిన్ని హక్కుల్ను (ఎ) ఒక జాతీయతను పొందడానికి మరియు మార్చుకొనడానికి హక్కును కలిగియున్నారు మరియు వికలత్వం ప్రాతిపదికన కానీ లేక ఏకపంతంగా కానీ తమ జాతీయతను కోల్పోరు.

(బి) దేశాంతర స్వేఛ్ఛా హక్కును వాడుకోవడంలో ఉపయోగపడే (వారి జాతీయతా పత్రాలు, లేక ఇతర గుర్తింపు పత్రాలు) లేక అదికారిక వలస ఉత్తర్వులు లాంటి సంబంధిత పత్రాలను సంపాదించుకొనడం, కలిగివుండడం మరియు

ఉపయోగించుకోవడంలో వారి సామర్థ్యాలను వికలత్వం ప్రాతిపదికన వారు కోల్పోరు.
(సి) తమ స్వంత దేశంతోసహా ఏ దేశాన్నయినా వదలి వెళ్ళగల స్వేచ్ఛను వారు కలిగి ఉంటారు.
(డి) వారి స్వదేశంలోకి ప్రవేశించడానికి గల హక్కును వికలత్వ ప్రాతిపదికనగానీ, ఏకపక్షంగా కానీ వారు కోల్పోరు.
**2.** వికలత్వం కలిగిన పిల్లలు జన్మించిన వెంటనే నమోదు చేయబడాలి. పేరును కలిగియుండటానికి, జాతీయతను పొందడానికి వారు పుట్టుకతోనే హక్కును కలిగిఉంటారు. సాధ్యమైనంత మేరకు వారి తల్లిదండ్రుల వివరాలు తెలుసుకోవడానికి మరియు తమకు తల్లిదండ్రుల నుండే సంరక్షణను పొందే హక్కును కలిగి ఉంటారు.

**19 వ ప్రకరణం :- స్వతంత్ర జీవనం మరియు సమాజంలో విలీనమవడం :**

ఈ ఒడంబడిక ప్రకారం సమాజంలో ఇతరులతో సమానంగా తమకునచ్చినట్లు జీవించే హక్కును వికలత్వం కలిగిన వ్యక్తులందరూ సమానంగా కలిగియున్నారని సభ్యరాజ్యాలు గుర్తించాలి. ఈ హక్కును పూర్తిగా అనుభవించుటకు మరియు సంపూర్ణ విలీనత్వంతో తమ సామాజిక భాగస్వామ్యాన్ని నెరపుటకు వికలత్వం కలిగిన వ్యక్తుల సౌకర్యార్థం తగిన ప్రభావవంతమైన చర్యలు చేపట్టాలి. వీటితో పాటు జరగాల్సినవ్వి
(ఎ) వికలత్వం గల వ్యక్తులు నిర్దేశించిన నివాస ఏర్పాట్లలోనే నివసించాల్సిన అగత్యం లేకపోవడం మరియు వారు ఇతరులతో సమాన ప్రాతిపదికగా తమ నివాస ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవడానికి మరియు ఎవరితోనైనా, ఎక్కడైనా నివసించడానికి అవకాశముండాలి.
(బి) వికలత్వం గల వ్యక్తులకు సమాజంలో విలీనవంతంగా నివసించడానికి ఆవశ్యకమైన ఆసరాగా వ్యక్తిగత సహాయంతో సహా, సౌలభ్యమైన నివాసం మరి ఇతర సామాజికమైన సహాక సేవల లభ్యత మరియు వారిని సమాజంలో వేరుగా చూడడాన్ని లేక ఏకాకిని చేయడాన్ని నిరోధించడం.
(సి) సాధారణ ప్రజానీకపు సామాజిక సౌకర్యాలు మరియు సేవలు వికలత్వం గల వ్యక్తులకు సమాన ప్రాతిపదికన లభించడం మరియు వారి అవసరాలకు చురుకైన స్పందన ఉండటం.

**20 వ ప్రకరణం :- వ్యక్తిగత చలనశక్తి :**

వికలత్వం గల వ్యక్తులకు సాధ్యమైనంత గొప్ప స్వేచ్ఛతో కూడిన స్వయం చలన శక్తి లభించేలా ప్రభావవంతమైన చర్యలను సభ్యరాజ్యాలు క్రింది వానితో సహా చేపట్టాలి.
(ఎ) వికలత్వం గల వ్యక్తుల స్వీయ ఎంపికకు, తగు సమయాన మరియు తగువిధాన వారికి సావకాశమైన ధరలో వ్యక్తిగత చలన సౌలభ్యతను సమకూర్చడం.
(బి) వికలత్వం గల వ్యక్తులకు సౌలభ్యమైన ధరతో నాణ్యమైన చలన సహాయకాలు, పరికరాలు, సాంకేతిక సహాయకాలు ఇంకా సందానకర్తలు మరియు సజీవసహాయకాలు వికలత్వం గల వ్యక్తులకు సౌలభ్యమైన ధరలో లభింపచేయడం.
(సి) వికలత్వం గల వ్యక్తులతో ప్రత్యేక సిబ్బంది కలసి పనిచేయడం మరియు వారికి చలన నైపుణ్యాల కొరకు శిక్షణ నివ్వడం.
(డి) వికలత్వంగల వ్యక్తుల చలనాల అన్ని దృక్కోణాలనూ పరిగణనలోకి తీసుకుంటూ చలన సహాయకాలు, పరికరాలు మరియు సాంకేతిక సహాయకాలను తయారు చేసేలా సదరు ఉత్పత్తిదారులను ప్రోత్సహించాలి.

**21 వ ప్రకరణం :- అభిప్రాయ వ్యక్తీకరణ స్వేచ్ఛ మరియు సమాచార సౌలభ్యత :**

సంజ్ఞాభాషలు, బ్రెయిలీ వృద్ధిచేయబడిన మరియు ప్రత్యామ్నాయభావ ప్రసరణల ద్వారా న్యాయమైన సమాచారాన్ని మరియు ఉపాయాలను పొందడానికి ప్రాధేయపడాల్సి రావడాల నుండి స్వేచ్ఛతోసహా, ఇతరులతో సమాన ప్రాతిపదికన స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తీకరించే హక్కును ఉపయోగించుకొను విధంగా సభ్యరాజ్యాలు తగిన చర్యలన్నింటినీ

తీసుకోవాలి మరియు వారి ఎంపిక ప్రకారం భావప్రసరణ యొక్క సౌలభ్యమైన ఇతరత్రా అన్ని సాధనాలు, విదానాలు మరియు రూపాలతో పాటుగా....

(ఎ) సాదారణ ప్రజల కొరకు సిద్ధము చేయబడిన సమాచారాన్ని వికలత్వం కలిగిన వ్యక్తుల యొక్క వివిధ రకాల వికలత్వాలకు సరిపడునటువంటి విదాలు మరియు సాంకేతికతలను సౌలభ్యంగా అదనపు ఖర్చేమి లేకుండా మరియు సమయానుకూలంగా అందించాలి.

(బి) అధికారిక వ్యవహారాలలో వికలత్వం కలిగిన వ్యక్తుల యొక్క ఇచ్చానుసారం సంజ్ఞాభాషలు, బ్రెయిలీ వృద్ధి చేయబడిన మరియు ప్రత్యామ్నాయ భావప్రసరణ మరియు వారి సౌలభ్యవంతమైన భావ ప్రసరణ యొక్క ఇతరత్రా అన్ని సాధనాలు, విధాలు మరియు రూపాలను ఉపయోగించుటను అనుమతించాలి మరియు సమకూర్చాలి.

(సి) ఇంటర్నెట్‌తో సహా సాధారణ ప్రజలకు సేవలందించే ప్రభుత్వేతర వర్గాలను, వికలత్వం గల వ్యక్తులకు సౌలభ్యమైన మరియు ఉపయుక్తమైన రూపాలలో సమాచార సేవలందించేలా ప్రోత్సహించాలి.

(డి) వికలత్వం వ్యక్తులకు తమ సేవలను సౌలభ్యం చేయడానికిగానూ, ఇంటర్నెట్ ద్వారా సమాచారాన్ని సమకూర్చేవారితో సహా ప్రజామాద్యమాన్ని ప్రోత్సహించాలి.

(ఇ) సంజ్ఞాభాషల వినియోగాన్ని గుర్తిస్తూ పెంపొందించాలి.

**<u>22 వ ప్రకరణం :- ఆంతరంగితకు గుర్తింపు/ గౌరవం :</u>**

1. వికలత్వం కలిగిన వ్యక్తియొక్క నివాసప్రాంతం లేక నివాస ఏర్పాట్లు/ అమరిక యెడల గౌరవం లేకపోవడం మరియు స్త్రీ లేక పురుషుని ఏకాంతము, కుటుంబము , ఇళ్ళ లేక ఉత్తర ప్రత్యుత్తరాలు మరి ఇతర విధాలైన భావప్రసరణలు ఏకపక్షంగా లేక చట్ట విరుద్ధంగా జోక్యానికి గురైతే అది వారి గౌరవ మర్యాదలపై చట్ట విరుద్ధమైన దాడులుగా పరిగణించబడుతుంది.

2. ఇతరులతో సమాన ప్రాతిపదికన, వికలత్వం కలిగిన వ్యక్తులకు తమ వ్యక్తిగత, ఆరోగ్య మరియు పునరావాస సమాచారాల యెడల ఆంతరంగికతకు సభ్యరాజ్యాలు రక్షణ కల్పించాలి.

**<u>23 వ ప్రకరణం :- గృహము మరియు కుటుంబానికి గుర్తింపు/ గౌరవం :</u>**

1. ఇతరులతో సమాన ప్రాతిపదికన వివాహం, కుటుంబం, మాతృ, పితృత్వము మరియు బంధుత్వాలకు సంబందించిన అన్ని విషయాలలో వికలత్వం గల వ్యక్తులకు వ్యతిరేకంగా వుండే వివక్షతను తొలగించుటకు, సభ్యరాజ్యాలు ప్రభావవంతమైన తగిన చర్యలను తీసుకోవాలి. అందుకొరకు గమనించాల్సినవి.

(ఎ) వివాహమాడే వయస్సులోని వికలత్వం కలిగిన వ్యక్తులందరి హక్కురీత్యా జీవితభాగస్వామ్యములయ్యేందుకు పూర్తి స్వేచ్ఛతో సమ్మతించి సిద్ధపడియున్న వారి కుటుంబాలను కనుగొనాలి.

(బి) వికలత్వం గల వ్యక్తుల హక్కులైనటువంటి తమకు ఎంతమంది పిల్లలుండాలి మరియు పిల్లల ప్రతి కాన్పుకు మద్య ఎంత ఎడముండాలో స్వేచ్ఛగానూ, బాద్యయుతంగానూ నిర్ణయించుకోవడం అందుకు తగిన వయస్సు యొక్క సమాచార సౌలభ్యత, పునరుత్పత్తి మరియు కుటుంబనియంత్రణల పై అవగాహనలను వికలత్వం గల వ్యక్తుల యొక్క హక్కులుగా గుర్తించబడ్డాయి. ఈ హక్కులను మరియు తమ సంతాన సాఫల్యతను కలిగివుండడానికి సమాన అవకాశాలన్నీ ఉపయోగించుకోవడానికి అవసరమగు సామర్థ్యాల కొరకు తగు ఉపాయాలను కల్పించాలి.

(సి) ఇతరులతో సమాన ప్రాతిపదికన వికలత్వం కలిగిన వ్యక్తులు పిల్లలను మరియు సంతాన సాఫల్యతను కలిగియుండాలి.

2. వికలత్వం కలిగిన వ్యక్తుల హక్కులు మరియు భాద్యతలైనటువంటి సంకరణత్వము, శిశుపోషణ నమ్మకత్వము మరియు పిల్లల దత్తత లేక వీనికి సమమైనటువంటి భావనలు, వీనియెడల గౌరవముతో సభ్యరాజ్యాలు వీటిని జాతీయ శాసనములు కలిగిఉండునట్లు చేయాలి మరియు అన్ని సందర్భాలలో ప్లిలల ప్రయోజనాలకే ప్రాదాన్యత నివ్వాలి.

సభ్యరాజ్యాలు, వికలత్వం కలిగిన వ్యక్తులకు పిల్లల సంరక్షణ భాధ్యతలను నెరవేర్చడంలో తగిన సహాయాన్ని ఇవ్వాలి.

3. వికలత్వం కలిగిన పిల్లలు కుటుంబ జీవిత గౌరవంతో సహా సమాన హక్కులను కలిగి ఉండునట్లు సభ్యరాజ్యాలు చేయాలి. ఈ హక్కులు వాస్తవమయ్యే దృక్పధంతో, వికలత్వం కలిగిన పిల్లలను దాచివుంచడం వారిని పరిత్యజించడం/ వదిలివేయడం, నిర్లక్ష్యం చేయడం మరియు ఒంటరివాళ్లుగా చేయడాలను నిరోధించాలి మరియు వారికి, వారి కుటుంబాలకు సత్వరమే విస్తారమైన సమాచారాన్ని, సేవలను మరియు మద్దతును అందించే బాద్యతను సభ్యరాజ్యాలు చేపట్టాలి.

4. వికలత్వం కలిగిన బిడ్డయెడల శ్రద్ధ తీసుకోలేని కుటుంబ పరిధిలో అది వీలుకానప్పుడు కుటుంబ నేపథ్యం లోనే సమాజ పరిధిలో తగు పోషణ చర్యలు తక్షణ చర్యలు చేపట్టే భాధ్యతను సభ్యరాజ్యాలు వహించాలి.

5. వికలత్వం కలిగిన బిడ్డ యొక్క తప్పనిసరి పరమ ప్రయోజనార్థం వర్తింపచేయతగిన న్యాయ మరియు చట్ట విధానాల ప్రకారం న్యాయస్థాన పున్నపరిశీలనచే తీర్పు చేయబడిన ప్రకారం, తగిన అధికారుల చేత తప్పించి/ తప్ప వికలత్వం కలిగిన బిడ్డతన తల్లిదండ్రుల వద్దనుండి వారి ఇష్టానికి వ్యతిరేకంగా వేరు చేయబడకుండా సభ్యరాజ్యాలు చూడాలి. బిడ్డకు కానీ, తన తల్లిదండ్రులలో ఏ ఒక్కరిలో కానీ వికలత్వం ఉన్నప్పుడు, సదరు వికలత్వ ప్రాతిపదికగా ఆ బిడ్డ తన తల్లిదండ్రుల నుండి వేరు చేయబడరాదు.

**<u>24 వ ప్రకరణం :- విద్య :</u>**

1. వికలత్వం కలిగిన వ్యక్తుల యొక్క విద్య హక్కును రాజ్యాలు గుర్తించాలి. ఈ హక్కును నిజమయ్యే ధృక్పదంతో వివక్షారహితంగా మరియు సమానవకాశ ప్రాతిపదికగా, అన్ని స్థాయిల్లోనూ, విలీన విద్యావిదానాన్ని మరియు జీవిత పర్యంత విద్యావకాశాన్ని సభ్యరాజ్యాలు కల్పించాలి.

(ఎ)మానవ గౌరవము మరియు ఆత్మగౌరవం మరియు స్వీయయోగ్యతల పూర్తి అభివృద్ధి మరియు మానవహక్కులు, మౌళికస్వేఛ్ఛలు మరియు మానవ వైవిధ్యాల యెడల గౌరవాలు బలపరచాలి.

(బి) వికలత్వం కలిగిన వ్యక్తుల వ్యక్తిత్వం, నైపుణ్యం మరియు సృజనాత్మకతలను అలాగే, వారి శారీరక మరియు మనో శక్తులనూ, వారి గరిష్ట సామర్ధ్యాలతో, వారి చేతనే అభివృద్ధి పరచబడాలి.

(సి) వికలత్వం కలిగిన వ్యక్తులు స్వేఛ్ఛా సమాజంలో ప్రభావవంతమైన భాగస్వామ్యంతో వ్యవహరించబడాలి.

2. ఈ హక్కు యొక్క వాస్తవికత కోసం సభ్యరాజ్యాలు చేయాల్సినవ్వి

(ఎ) వికలత్వం కల వ్యక్తులు సార్వజనీన విద్యావిధానం నుండి వికలత్వం ప్రాతిపదికన వేరు చేయబడరాదు. వికలత్వం కలిగిన పిల్లలు ఉచిత మరియు నిర్బంద ప్రాధమిక మరియు మాద్యమిక విద్యలను అభ్యసించగలగాలి.

(బి) వికలత్వం కల వ్యక్తులు వాళ్ల నివసిస్తున్న సమాజంలోని వ్యక్తులతో సమాన ప్రాతిపదికన విలీనవంతం గానూ, గుణాత్మకంగానూ, ఉచితంగానూ, ప్రాదమిక మరియు మాద్యమిక విద్యలను అభ్యసించగలగాలి.

(సి) వ్యక్తిగత అవసరాలకు సహేతుకమైన సావకాశాలనివ్వాలి.

(డి) సార్వజనీన విద్యావిధానంలోనే ప్రభావవంతమైన విద్యాభ్యాసాన్ని పొందడానికి అవసరమైన మద్దతును గ్రహించాలి.

(ఇ) వ్యక్తిగతంగా ఆయొక్క ప్రభావవంతమైన మద్దతు చర్యలు విద్యాసంవత్సరంలో గరిష్ట కాలము, సాంఘీకాభివృద్దివంతంగా మరియు స్థిరంగా ఉన్నటువంటి వాతావరణంలో పూర్తి విలీనత్వం సాధనే లక్ష్యంగా అందించబడాలి.

3. వికలత్వం కలిగిన వ్యక్తులు సామాజిక సభ్యులుగా మరియు విద్యాభ్యాసంలో పూర్తిగా, సమానంగా భాగస్వామ్యులయ్యే సౌకర్యార్థం వాళ్ల జీవిత మరియు సామాజిక అభివృద్ధి నైపుణ్యాలను నేర్చుకునేందుకు సభ్యరాజ్యాలు సాయపడాలి. ఈ దిశగా సభ్యరాజ్యాలు చేపట్టాల్సిన తగు చర్యల్లు-

(ఎ) బ్రెయిలీ, ప్రత్యామ్నాయ లిపులు, అభివృద్ధి చేయబడతూ మరియు ప్రత్యామ్నాయవిదానాలు, ఉపాయాలు మరియు భావప్రకరణా రూపాలు, సామర్ధ్యం మరియు చలన సామర్ధ్యాలు నేర్చుకోవడానికి సౌకర్యాల మరియు సరియగు మద్దతు శీఘ్ర సహాయాలను అందించాలి.

(బి) బధిరుల కోసం సంజ్ఞాభాష నేర్చుకునే సౌకర్యాన్ని కల్పించాలి మరియు ఆచరణా గుర్తింపు పరిజ్ఞానాన్ని పెంపొందించాలి.
(సి) వ్యక్తుల విద్యాభ్యాసంలో మరీ ముఖ్యంగా పిల్లల విషయంలో అందత్వము, బధిరత్వము మరియు ఈ రెండిటినీ కలిగి ఉన్న వారి కొరకు బాగా సరిపోయే భాషలు మరియు భావ ప్రసరణ యొక్క విధాలు, ఉపాయాలను వ్యక్తిగతంగానూ, విద్యాసంవత్సరంలో గరిష్టకాలము మరియు సాంఘీకాభివృద్ధివంతంగా నుండే వాతావరణంలోనూ అందేలా చూడాలి.
**4.** ఈ క్రమంలో ఈ హక్కు వాస్తవమయ్యేందుకు సాయపడేలా సభ్యరాజ్యాలు తగిన చర్యలు తీసుకోవాలి.
సంజ్ఞాభాషలు మరియు బ్రెయిలీలందు పరిజ్ఞానము గల వికలత్వం కలిగిన వ్యక్తులను ఉపాధ్యాయులుగా నియమించాలి. విద్యా భోదనలోని అన్ని స్థాయిలలో పనిచేసే సిబ్బంది మరియు వృత్తినిపుణులకు శిక్షణను ఇప్పించాలి. వికలత్వం కలిగిన వ్యక్తులకు సహాయపడునటువంటి భావప్రకరణకు సంబంధించి తగువిధము అభివృద్ధిపరచబడిన ప్రత్యామ్నాయ విదాలు, ఉపాయాలు, రూపాలను మరియు విధ్యాభ్యాస మెళకువలు, సామగ్రి యొక్క ఉపయోగాలను వికలత్వ అవగాహనలతో పై శిక్షణ చక్కగా మేళవించగలదు.
**5.** వికలత్వం గల వ్యక్తులు అందరితో సమాన ప్రాతిపదికన వివక్షకు అతీతంగా సార్వజనీన ఉన్నతవిద్యను , వృత్తి వ్యవహారాల శిక్షణను, వయోజన విద్యను మరియు జీవితకాల అభ్యాసానికి సావకాశాన్ని కలిగిఉండేలా సభ్యరాజ్యాలు తగు చర్యలు తీసుకోవాలి.

**<u>25 వ ప్రకరణము :- ఆరోగ్యము :</u>**

ఉన్నతమైన, పొందతగిన ప్రమాణాలతో కూడిన ఆరోగ్యాన్ని వికలత్వ ప్రాతిపదికన వివక్ష లేకుండా, అనుభవించే హక్కును వికలత్వం వ్యక్తులకు లింగపరమైన వివేకంతో కూడిన ఆరోగ్యపరమైన పునరావాసముతో సహా, లింగపరంగా వివేకంతో కూడిన ఆరోగ్య సేవలు, సావకాశమయ్యేందుకు తగిన చర్యలన్నింటినీ సభ్యరాజ్యాలు చేపట్టాలి.
(ఎ) లింగపరమైన, లైంగికావసర మరియు పునరుత్పత్తి పరమైన ఆరోగ్యం మరియు జనాభా ఆధారిత ప్రజారోగ్య కార్యక్రమాలు లాంటి విషయాలతో సహా ఇతరులకు అందిస్తున్న ఉచిత లేక సహేతుకమైన ఆరోగ్య సంరీకరణను మరియు సంబందిత కార్యక్రమాలను, వికలత్వం కలిగిన వ్యక్తులకు కూడా అదే స్థాయి, నాణ్యత మరియు ప్రామాణాలతో అందించాలి.
(బి) సదరు వైద్యసేవలు అవసరమైన వికలత్వం కలిగిన వ్యక్తులను తగిన చొరవతో గుర్తించి ప్రత్యేకించి వారి వికలత్వం కారణాన) శీఘ్రగతిన వారికి ఆ సేవలు అందించాలి. పిల్లలు మరియు వృద్ధులతో సహా భవిష్యత్తులో వారికి వికలత్వాలు కలగడాన్ని, తగ్గించడానికి మరియు నిరోధించడానికి తగిన సేవలను రూపొందించాలి.
(సి) గ్రామీణ ప్రాంతాలతో సహా ప్రజలయొక్క స్వీయ జనుల మధ్యనే సాధ్యమైనంత వరకు ఈ యొక్క వైద్యసేవలందించాలి.
(డి) 'బహిరంగ మరియు వ్యక్తిగత ఆరోగ్య సంరక్షీకరణ యొక్క నైతిక ప్రమాణాల గురించి ప్రచారం మరియు శిక్షణల ద్వారా వికలత్వం కలిగిన వ్యక్తుల మానవహక్కులు, గౌరవం, సాధికారత మరియు అవసరాల గురించిన అవగాహన పెంపుదల మధ్య 'పరిజ్ఞానయుత స్వేఛ్ఛా సమ్మతి' ప్రాతిపదికలో వికలత్వం కలిగిన వ్యక్తులకు ఇతరులతో సమానంగా అదే నాణ్యతతో కూడిన సంరక్షణనివ్వడానికి, ఆరోగ్య, వృత్తి నిపుణుల ఆవశ్యకత కలదు.
(ఇ) అందరికీ సమభావంగా, సహేతుకంగా అందాల్సిన, ఆరోగ్యబీమా, జీవిత బీమాల్లాంటి జాతీయ చట్టములో అనుమతించబడిన బీమాలను పొందడంలో వికలత్వం కలిగిన వ్యక్తులకు వ్యతిరేకమైన వివక్షలను నిషేదించాలి.
(ఎఫ్) ఆరోగ్య సంరక్షణ లేక ఆరోగ్యసేవలు లేక ఆహారము మరియు పానీయాలను, వికలత్వ ప్రాతిపదికన వివక్షాపూరితంగా తిరస్కరించడానికి నిరోధించాలి.

**<u>26 వ ప్రకరణం :- సామర్ధ్యము మరియు వాని పునరావాసము :</u>**

**1.** సంపూర్ణ స్వాతంత్రాన్ని మరియు శారీరక, మానసిక, సాంఘీక నైపుణ్యాపరమైన పూర్తి సామర్ధ్యాలను వికలత్వం కలిగిన వ్యక్తులు పొందడానికి మరియు వానిని నిరూపించుకొనేలాగ వారికి తగిన మద్ధతును అందజేయడంతో సహా, సభ్యరాజ్యాలు తగిన ప్రభావవంత చర్యలు తీసుకోవాలి. ఆ దిశగా, సామర్ధ్యము మరియు వాని పునరావాస సేవలను విశ్లేషించి ఆరోగ్యము,

ఉపాధి, విద్య మరియు సామాజిక సేవారంగాలను కూడా తీసి వాటి సభ్యరాజ్యాలు వాటిని శక్తివంతం చేస్తూ ఘనంగా విస్తరింపచేయాలి. వీటిని సాధించడానికి గానూ..

(ఎ) వ్యక్తిగత అవసరాలు మరియు సామర్ధ్యాలను బహుముఖ పరిశీలన జరిపిన మదింపు ఆధారంగా వాని పునరావాస సేవలు మరియు కార్యక్రమాలుండాలి. వీటిని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలి.

(బి) అన్ని సాంఘిక దృక్కోణాలతో సమాజంలో భాగస్వామ్యానికి మరియు విలీనమవ్వడానికి సామర్ధ్యము మరియు పునరావాస సేవలు మరియు కార్యక్రమాలు మద్దతునివ్వాలి. వికలత్వం కలిగిన వ్యక్తులకు గ్రామీణ ప్రాంతాలతో సహా, తమ స్వజనులతో సాధ్యమైనంత సన్నిహితంగానూ మరియు స్వచ్ఛందంగానే ఈ సేవలు లభించాలి.

**2.** సామర్ధ్యము మరియు వాని పునరావాస సేవలయెడల పనిచేసే నిపుణులు మరియు సిబ్బందికి ప్రాథమిక మరియు నిరంతర శిక్షణను, సభ్యరాజ్యాలు పెంపొందిస్తూ అభివృద్ధి పరచాలి.

**3.** వికలత్వం కలిగిన వ్యక్తుల కొరకు రూపొందించబడిన, సామర్ధ్య మరియు వాని పునరావాస సంబంధమైన పరికరాలు మరియు సాంకేతికతల యొక్క లభ్యత, పరిజ్ఞానము మరియు ఉపయోగాలను, సభ్యరాజ్యాలు పెంపొందించాలి.

**<u>27 వ ప్రకరణం :- పని మరియు ఉద్యోగము :</u>**

**1.** వికలత్వం కలిగిన వ్యక్తుల యొక్క 'అందరిలో సమాన ప్రాతిపదికన పనిచేసే హక్కును' సభ్యరాజ్యాలు గుర్తించాలి. అదే విధంగా విలీనవంతంగానూ, సావకాశంగానూ వుండే బహిరంగ వాతావరణంలోని విపణి క్షేత్రంలో , వికలత్వం కలిగిన వ్యక్తులు తాము స్వేచ్ఛగా ఎంపిక చేసుకొన్న లేక అంగీకరించియున్న పని ద్వారా లబ్ధిదాయకంగా జీవించే అవకాశాన్ని కూడా వారు హక్కుగా కలిగియున్నారని, సభ్యరాజ్యాలు గుర్తించాలి. పని చేసే సందర్భంలో వికలత్వానికి గురైన వ్యక్తులతో సహా, వికలత్వం కలిగిన వ్యక్తులందరికీ గల 'పనిచేసే హక్కును, సభ్యరాజ్యాలు రక్షిస్తూ పెంపొందించాలి. శాసనాలతో సహా తగిన విధానాలను క్రింది వానితో సహా చేపట్టాలి.

(ఎ) 'నియామకపు నిబంధనలు'కకూలిపని మరియు ఉద్యోగం, ఉద్యోగ భద్రత, ఉద్యోగాలభివృద్ధి మరియు ఆరోగ్యదాయకమైన భద్రమైన పరిస్థితులలో పనిచేయడం వీటితో పాటుగా అన్నిరకాల ఉద్యోగాలకు సంబంధించిన అన్ని విషయాలపై గౌరవంతో, వికలత్వ ప్రాతిపదికన వివక్షను నిషేదించాలి.

(బి) సరియైన మరియు అనుకూలమైన ఉద్యోగ పరిస్థితులకోసం అందరితో సమాన ప్రాతిపదికన వికలత్వం కలిగిన వ్యక్తుల హక్కులను కాపాడాలి. సమగౌరవ పనికోసం సమాన అవకాశాలు మరియు సమాన ప్రతిఫలము, భద్రమైన మరియు ఆరోగ్యకర పని పరిస్థితులతో సహా, వేదింపుల నుండి రక్షణ మరియు అభ్యర్ధనలకు తగిన పరిహారాలను అందించాలి.

(సి) అందరితో సమాన ప్రాతిపదికన వికలత్వం కలిగిన వ్యక్తులు, తమ కార్మిక మరియు కూలీ సంఘాల హక్కులను వినియోగించుకొనగలిగేలా చూడాలి.

(డి) వికలత్వం కలిగిన వ్యక్తులు సార్వత్రికమైన సాంకేతిక మరియు నైపుణ్యపర మార్గదర్శక కార్యక్రమాలు, ఉద్యోగ శిక్షణా సేవలు మరియు కాలానుగుణ మరియు నిరంతర శిక్షణలను, చక్కని సౌలభ్యంతో పొందడానికిగానూ వారిని సమర్ధపరచాలి.

(ఇ) వికలత్వం కలిగిన వ్యక్తులకు విపణి క్షేత్రంలో అవకాశాలను మరియు ఉద్యోగ జీవితాభివృద్ధిని పెంపొందించాలి. అలాగే ఉద్యోగాలను గుర్తించడానికి, పొందడానికి, నిర్వహణకు మరియు పునరుద్యోగాలకు అవసరమైన సహాయాన్ని అందించాలి.

(ఎఫ్) స్వీయ ఉపాధి, వ్యాపార దక్షత, స్వంత వ్యాపారాలను ప్రారంభించడం మరియు సహకార విధానాల అభివృద్ధికి అవకాశాలను పెంపొందించాలి.

(జి) ప్రభుత్వపర వాణిజ్య విభాగాలలో వికలత్వం కలిగిన వ్యక్తులకు ఉపాధి.

(హెచ్) ప్రభుత్వేతర వాణిజ్యవిభాగాలలో వికలత్వం కలిగిన వ్యక్తులకు ఉపాధిని పెంపొందించాలి. అంగీకార యోగ్యమైన పనుల కార్యక్రమాలు, ప్రోత్సాహకాలు లాంటి ఇతర చర్యలను కలిగిన తగు విధానాలు, చర్యలతో ఈ ఉపాధి కల్పన ఉండాలి.

(1) కార్యస్థలి నందు వికలత్వం కలిగిన వయక్తులకు సహేతుకమైన సావకాశం లభించేలా చూడాలి.

(2) బహిరంగ విపణి క్షేత్రంలో వికలత్వం కలిగిన వ్యక్తుల కార్యానుభవాన్ని పెంపొందించాలి.

(3) వికలత్వం కలిగిన వ్యక్తులకు వృత్తి వ్యవహారాల మరియు నిపుణతల పునరావాసం, ఉద్యోగంలో పట్టును కలిగించే మరియు భాద్యతల పునఃస్వీకార కార్యక్రమాలను పెంపొందించాలి.

2. వికలత్వం కలిగిన వ్యక్తులు బానిసత్వానికి లేక దాస్యానికి గురికాకుండాను మరియు బలవంతపు లేక అనివార్యంగా కష్టించే పరిస్థితి లేకుండా భద్రత, సభ్యరాజ్యాలు కలుగజేయాలి.

## 28 వ ప్రకరణం :- సంతృప్తికర స్థాయిలో జీవనం మరియు సామాజిక భద్రతలు :

1. సంతృప్తికరమైన ఆహారం, బట్టలు మరియు నివాసం ఇంకా నిరంతర జీవనస్థితుల అభివృద్ధితో, తాము తమ కుటుంబాలు సంతృప్తిగా జీవించడానికి వికలత్వం కలిగిన వ్యక్తులకు గల హక్కును సభ్యరాజ్యాలు గుర్తించాలి. వికలత్వ ప్రాతిపదికన వివక్షలేకుండా, ఈ హక్కు సంభావ్యతను పెంపుదలచేస్తూ తగిన భద్రతను సమకూర్చడానికి సభ్యరాజ్యాలు ఈ క్రింది చర్యలు చేపట్టాలి.

(ఎ) సమాన సావకాశంతో వికలత్వం కలిగిన వ్యక్తులకు శుభ్రమైన నీటివసతి మరియు సహేతుకమైన సేవలు, ఉపకరణాలు మరియు వికలత్వానికి సంబందించే ఇతరసేవలు లభించేలా చూడాలి.

(బి) సాంఘిక భద్రత మరియు పేదరిక తగ్గింపు కార్యక్రమాలు వికలత్వం కలిగిన వ్యక్తులకు మరీ ముఖ్యంగా వికలత్వం కలిగిన మహిళలు, బాలికలు మరియు వృద్ధులకు సావకాశమయ్యేలా చూడాలి.

(సి) సంతృప్తికరమైన శిక్షణ, మనోచైతన్యసేవ, ఆర్థిక తోడ్పాటు మరియు వారి కుటుంబాలకు సావకాశమై తోడ్పాటునివ్వాలి.

(డి) ప్రజా గృహనిర్మాణ కార్యక్రమాలు వికలత్వం కలిగిన వ్యక్తులకు సావకాశంగా ఉండాలి.

(ఇ) వికలత్వం కలిగిన వ్యక్తులకు భృతులు మరి అట్టి కార్యక్రమలు సమాన సావకాశంగా లభించేలా చూడాలి.

## 29 వ ప్రకరణం :- రాజకీయ మరియు ప్రజాజీవితంలో భాగస్వామ్యం :

సభ్యరాజ్యాలు వికలత్వం కలిగిన వ్యక్తుల రాజకీయ హక్కులకు అందరితో సమానంగావాటిని అనుభవించే అవకాశానికి పూచీ ఉండాలి. మరియు భాద్యత స్వీకరించాల్సినవి....

(ఎ) అందరిలో సమానంగా వికలత్వం కలిగిన వ్యక్తులు రాజకీయ మరియు ప్రజాజీవితంలో పూర్తిగానూ మరియు ప్రభావవంతంగానూ పాల్గొనగలిగేలా చూడాలి. వికలత్వం కలిగిన వ్యక్తులు ప్రత్యేకంగా లేక స్వేచ్ఛగా తమ ప్రతినిధులను నిర్ణయించుకోవడంతో సహా, ఓటు వేసే హక్కును మరియు తామే ఎన్నిక అయ్యే అవకాశాన్ని క్రిందివానితో పాటుగా కలిగియుండాలి.

(1) ఓటు వేసే విధానాలు, సౌకర్యాలు మరియు ఉపకరణాలు వికలత్వం కలిగిన వ్యక్తులచే సులభంగా ఉపయోగించబడేలా వారికి అర్థమయ్యేలా మరియు వారికి సరిపడు సావకాశాన్ని కలిగియుండాలి.

(2) వికలత్వం కలిగిన వ్యక్తుల, ప్రజాభిప్రాయ సేకరణలు మరియు ఎన్నికలలో నిర్భయంగా, రహస్య ఓటింగ్‌లో పాల్గను హక్కు రక్షింపబడాలి మరియు వారుఎన్నికలలో నిలబడడానికి, చక్కగా తమ కార్యాలయాన్ని నిర్వహించుకోవడానికి మరియు అన్ని ప్రజావ్యవహారాలను, ప్రభుత్వంలోని అన్ని స్థాయిల్లో నిర్వర్తించగలగడానికి, ఉపయోగపడే సహాయాన్ని మరియు నవీన సాంకేతికతలను అవసరమైనచోట్ల అందించాలి.

(3) వికలత్వం కలిగిన వ్యక్తులు వివక్షారహితంగానూ, అందరితో సమాన ప్రాతిపదికనా ప్రజావ్యవహారాలను నిర్వహించడంలో పూర్తిగా, ప్రభావవంతంగా పాల్గొనే వాతావరణాన్ని చురుకుగా పెంపొందించాలి మరియు క్రింది వాటితో సహా

ప్రజావ్యవహారాలలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి.
(1) దేశ రాజకీయ మరియు ప్రజాజీవితాలకు సంబంధించిన ప్రభుత్వేతర సంస్థలు మరియు కూటములలోను అలాగే రాజకీయ పార్టీల వ్యవహారాలలోను వాటి కార్యక్రమాలలోను వికలత్వం కలిగిన వ్యక్తుల భాగస్వామ్యం.
(2) వికలత్వం కలిగిన వ్యక్తులకు అంతర్జాతీయంగా, జాతీయంగా, ప్రాంతీయంగా మరియు స్థానికంగా ప్రాతినిధ్యం వహించడానికి, వికలత్వం కలిగిన వ్యక్తుల సంఘాలను ఏర్పరచి అందులో సభ్యులు కావడం.

**30 వ ప్రకరణం :- సాంస్కృతిక జీవనం, వినోదము, విరామము మరియు క్రీడలలో పాల్గొనడం :**

1. అందరితో సమానంగా సాంస్కృతిక జీవనంలో భాగం పొందడానికి వికలత్వం గల వ్యక్తులకుగల హక్కులకు గల హక్కును సభ్యరాజ్యాలు గుర్తించాలి. వారి క్రిందివానిని పొందడానికి తగిన చర్యలన్నీ తీసుకోవాలి.
(ఎ)అనుకూలమైన రూపాలలోని సాంస్కృతిక సామాగ్రి సావకాశ లభ్యతను అనుభవించడం.
(బి)అనుకూలమైన రూపాలలోని టి.వి కార్యక్రమాలు, చలనచిత్రాలు, ప్రదర్శనశాలలు మరి ఇతర సాంస్కృతిక కార్యక్రమాల సావకాశ లభ్యతను అనుభవించడం.
(సి) ప్రదర్శనశాలలు, పురావస్తుశాలలు, చలనచిత్రాలు, గ్రంధాలయాలు మరియు పర్యాటక సేవలు లాంటి సాంస్కృతిక ప్రదర్శనలు లేక సేవలను సావకాశమైన స్థానాల నుండి అనుభవించడం. ముఖ్యమైన జాతీయ సాంస్కృతిక ప్రదేశాలు మరియు చారిత్రక నిర్మాణాలను సాధ్యమైనంత మేరకు అనుభవించు సావకాశతను కలిగివుండటం.
2. వికలత్వం కలిగిన వ్యక్తులు తమ సృజన, కళాత్మక మరియు మేధో సామర్థ్యాలను కేవలం స్వలాభానికేగాక సమాజాభివృద్ధి కోసమూ, అభివృద్ధి చేసుకుని ఉపయోగించుకొను అవకాశాన్ని కలిగియుండటానికి సభ్యరాజ్యాలు తగు చర్యలు తీసుకోవాలి.
3. వికలత్వం కలిగిన వ్యక్తులు సాంస్కృతిక సామగ్రిని పొందడానికి, మేధోపర ఆస్తిహక్కుల రక్షణ చట్టము అహేతుకమైన లేక వివక్షాపూరితమైన అవరోధాన్ని కలగజేయకుండా సభ్యరాజ్యాలు, అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా తగిన చర్యలన్నీ చేపట్టాలి.
4. సంజ్ఞాభాషలు మరియు బధిర జీవన శైలులతో సహావికలత్వం కలిగిన వ్యక్తులు వారి నిర్దుష్టమైన సంస్కృతి మరియు ఉచ్చారణా విధానాల గుర్తింపునకు మరియు మద్దతుకు అందరితో సమానంగా హక్కును కలిగియుంటారు.
5. వికలత్వం కలిగిన వ్యక్తులు వినోదాత్మకమైన, విరామ మరియు క్రీడాకలాపాలలో అందరితో సమాన ప్రాతిపదికన పాల్గొన గలగాలనే దృక్పథంతో సభ్యరాజ్యాలు, తగిన చర్యలు చేపట్టాలి.
(ఎ) ప్రధాన స్రవంతి యొక్క అన్ని స్థాయిల్లో క్రీడాకలాపాలలో, వికలత్వం కలిగిన వ్యక్తులు సాధ్యమైనంత పూర్తి స్థాయిలో పాల్గొనడాన్ని ప్రోత్సహిస్తూ పెంపొందించాలి.
(బి) నిర్దుష్ట వికలత్వ క్రీడా కలాపాలను మరియు వినోద కార్యక్రమాలను వికలత్వం కలిగిన వ్యక్తులు రూపొందించి, వృద్దిపరచి మరియు పాల్గను అవకాశాన్ని కల్పించాలి. ఈ దిశగా తగిన సూచనలు, శిక్షణ మరియు వనరులను అందరితో సమాన ప్రాతిపదికన పొందే అవకాశాన్ని ప్రోత్సహించాలి.
(సి) క్రీడలు, వినోదం మరియు క్రీడా కలాపాలతోసహా, పాఠశాల విధానంలోని అటువంటి కలాపాలలో వికలత్వం కలిగిన వ్యక్తులకు, సావకాశ సేవలు లభించేలా చూడాలి.
(డి) ఆటలు, వినోదం మరియు పర్యాటక ప్రదేశాలకు సావకాశాన్ని వికలత్వం కలిగిన వ్యక్తులు కలిగిఉండేలా చూడాలి.
(ఇ) వినోదాత్మకమైన పర్యాటక, విరామ మరియు క్రీడాకలాపాల నిర్వహణలో జోక్యం కలిగియున్న వారి నుండి వికలత్వం కలిగిన వ్యక్తులకు, సావకాశ సేవలు లభించేలా చూడాలి.

**31 వ ప్రకరణం :- గణాంకాలు మరియు సమాచార సేకరణ :**

1. ప్రస్తుత ఒడంబడికను దీప్తిమంతం చేయుటకు వీలు కల్పించే విధాన నిర్మాణం మరియు ఆచరణకుగాను, గణాంక మరియు పరిశోధనా విషయాలతో సహా తగినటువంటి సమాచార సేకరణా బాధ్యతను సభ్యరాజ్యాలు చేపట్టాలి. ఈ

సమాచార సేకరణ మరవియు నిర్వహణల విధానం ఈ క్రింది విధంగా ఉండాలి.
(ఎ) వికలత్వం కలిగిన వ్యక్తుల గోప్యతకు ఆంతరంగికత్వం గౌరవం ఉండుటకుగాను, విషయ భద్రతకు శాసనాలతో సహా చట్ట బద్ధంగా ఏర్పడిన రక్షణలను అంగీకరించడం.
(బి) మానవ హక్కులు, మౌళిక స్వేఛ్ఛలు మరియు గణాంకాలలోని నైతికసూత్రాల రక్షణ కొరకు అంతర్జాతీయంగా అంగీకరించబడిన నియమాలను అనుసరించడం.
2. ప్రస్తుత ఒడంబడిక క్రింద ఉన్న సభ్యరాజ్యాల బాద్యతల అమలు మదింపులో సహాయపడటానికి ఈ ప్రకరణమునకు అనుగుణముగా సేకరించబడిన సమాచారాన్ని తగువిధంగా వర్గీకరించి ఉపయోగించాలి. తమ హక్కులను వినియోగించు కోవడంలో వికలత్వం కలిగిన వ్యక్తులకు ఎదురవుతున్న అవరోధాలను గుర్తించి ఎత్తిచూపడానికి కూడా, ఈ సమాచార వర్గీకరణ సాయపడాలి.
3. సభ్యరాజ్యాలు, ఈ గణాంకాలను విస్తృత వ్యాప్తిచేసే బాధ్యత వహించాలి. వికలత్వం కలిగిన వ్యక్తులకు మరి ఇతరులకు సావకాశంగా లభించేలా చూడాలి.

## 32 వ ప్రకరణం :- అంతర్జాతీయ సహకారము :

1. ప్రస్తుత ఒడంబడిక యొక్క ఉద్దేశ్యము మరియు లక్ష్యాలు నెరవేరడానికి చేసే జాతీయ ప్రయత్నాలలో, అంతర్జాతీయ సహకారము మరియు మద్దతుల పెంపుదల ప్రాముఖ్యాన్ని సభ్యరాజ్యాలు, గుర్తించాలి. సారూప్యత గల ప్రాంతీయ, అంతర్జాతీయ సంస్థలు మరియు నాగరిక సమాజము మరీ ముఖ్యంగా వికలత్వం కలిగిన వ్యక్తులతో పనిచేసే సంస్థల మద్య సహకార మద్దతులను మరియు ఆ సంస్థలకు సభ్యరాజ్యాల భాగస్వామ్యంతో కూడిన సహకార మద్దతులను, పెంపొందించే, ప్రభావవంత చర్యలను సభ్యరాజ్యాలు చేపట్టాలి. అటువంటి చర్యలు క్రింది విషయాలను కలిగిఉండాలి.
(ఎ) వికలత్వం కలిగిన వ్యక్తులను అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలతో సహా అంతర్జాతీయ సహకారము విలీనవంతంగాను మరియు సావకాశంగాను వుండేలా చూడాలి.
(బి) సమాచారము అనుభవాలు,శిక్షణా కార్యక్రమాలు మరియు ఆదర్శప్రాయమైన ఆచరణలను మార్పిడి చేసుకోవడం మరియు పంచుకోవడాలతో సహా, సామర్ధ్య నిర్మాణాన్ని కల్పించి పెంపొందించాలి.
(సి) శాస్త్ర సాంకేతికజ్ఞాన పరిశోధన మరియు సావకాశాలతో సహకారాన్ని కల్పించాలి. మరియు ..
(డి) సాంకేతికతల బదిలీ ద్వారా సావకాశమైన సహాయ సాంకేతికతలను కలసిపంచుకునే అవకాశాన్ని కల్పించడంతో సహా తగినటువంటి సాంకేతిక మరియు ఆర్థిక ఊతాన్ని అందించాలి.
2. ఒడంబడిక ప్రకారం వాటి బాధ్యతలను నెరవేర్చడానికి, ప్రతి సభ్యరాజ్యమూ ఈ ప్రకరణము యొక్క అవకాశాలను దురభిమాన రహితముగాను వాటిని తమ బాధ్యతగాను స్వీకరించాలి.

## 33 వ ప్రకరణం జాతీయ స్థాయిలో అమలు మరియు పర్యవేక్షణ

1. ప్రస్తుత ఒడంబడిక అమలుకు సంబంధించిన విషయాల కొరకు సభ్యరాజ్యాలు తమ సంస్థాగత విధానానికి అనుగుణంగా ఒకటి అంతకు మించిన ప్రధాన స్థానాలను, ప్రభుత్వ పరిధిలో ఏర్పరచాలి. భిన్న రంగాలలో మరియు స్థాయిలలో సంబందిత చర్యలను జరిపించుటకు గాను, సహకార యంత్రాంగాన్ని ఏర్పరచడానికి లేక నియమించడానికి అవసరమయ్యే మద్దతు ఇవ్వాలి.
2. సభ్యరాజ్యంలోని తమ న్యాయ మరియు పరిపాలన విధానాలు, నిర్వహణ, ధృఢపరచడం, నియమించడం లేక ఏర్పరచడాలతో అనుగుణంగా ప్రస్తుత ఒడంబడిక అమలుకు తగినటువంటి ఒకటి ఎక్కువ యంత్రాంగాలతో సహా, ప్రణాళికాబద్ధ రూపాన్ని తగిన భద్రతలో పెంపొందిస్తూ సభ్యరాజ్యాలు పర్యవేక్షించాలి. అట్టి యంత్రాంగం ఏర్పడినప్పుడు లేక నియమించబడినప్పుడు, మానవ హక్కుల భద్రతను పెంపొందించే జాతీయ సంస్థల వ్యవహారం మరియు హోదాలకు

సంబంధించిన సూత్రాలను, సభ్యరాజ్యాలు పరిగణలోనికి తీసుకోవాలి.

3. పౌర సమాజము ముఖ్యంగా వికలత్వం కలిగిన వ్యక్తులు మరియు వారికి ప్రాతినిధ్యం వహించే సంస్థలు పర్యవేక్షణా వ్యవహారంలో జోక్యం చేసుకొని, సంపూర్ణంగా పాల్గొనాలి.

**34 వ ప్రకరణం :- వికలత్వం కలిగిన యొక్క హక్కులపై సంఘము/కమిటీ :**

1. వికలత్వం కలిగిన వ్యక్తుల యొక్క హక్కుల యెడల సంఘము (ఇకమీదట దీనిని సంఘము అని సంభోధించడం జరుగుతుంది) ఒక దానిని ఏర్పరచాలి. అది తనకందజేయబడిన బాధ్యతలను, ఇప్పటి నుండి ముందుకు తీసుకెళ్ళాలి.

2. ప్రస్తుత ఒడంబడిక ప్రతిపాదింపబడే సమయానికి, పన్నెండు మంది నిపుణులతో కూడిన సంఘము నిర్మితమైవుంటుంది. ఈ ఒడంబడికను అరవై సభ్యరాజ్యాలు ఆమోదం పొందిన లేక రూఢీ చేయబడిన తరువాత సభ్యులుగా చేరేందుకు గరిష్టంగా పద్దెనిమిది మందికి అవకాశం ఉన్న ఈ సంఘములోకి మరో ఆరు మందిని చేర్చుకోవాలి.

3. ఈ ఒడంబడికకు సంబంధించిన రంగంలో గుర్తింపు కలిగిన అనుభవాన్ని తగినంతగా కలిగియుండి తమ స్వీయసామర్థ్యంనూ మరియు ఉన్నత నైతిక నిబద్ధతతోనూ సంఘములోని సేవలందించాలి. తమ అభ్యర్థుల అభ్యర్థిత్వ ప్రతిపాదనకు చేయు సందర్యాన, ప్రస్తుత ఒడంబడిక నందలి 4.3 వ ప్రకరణములో పొందుపరిచిన అవకాశం యెడల సానుకూల దృక్పధానికై సభ్యరాజ్యాలు ఆహ్వానించబడుతాయి.

4. సంఘము సభ్యుల సభ్యరాజ్యాలచే ఎన్నికలో ప్రాంతీయ సమతుల్య పంపిణీ, భిన్న నాగరికతల భాగస్వామ్యం, న్యాయ విధానాల, సూత్రాలపరంగానూ, లింగపరమైన సమతుల్య భాగస్వామ్యం మరియు వికలత్వం కలిగిన నిపుణుల భాగస్వామ్యాలకు సానుకూలతను కల్పించాలి.

5. ఐక్యరాజ్య సమితి కార్యార్థం దాని అధికారం మరియు రక్షణలతో, ఒడంబడిక యొక్క సౌమ్యవిభాగాల లో ఏర్పరచియున్న సౌకర్యాలు, అధికారాలు మరియు రక్షణల పరమైన నిపుణల యొక్క సేవల యెడల సంఘము సభ్యుల హక్కును కలిగియున్నారు.

**35 వ ప్రకరణం :- సభ్యరాజ్యాలచే నివేదికలు :**

1. ప్రస్తుత ఒడంబడిక క్రింద తనకున్న బాధ్యతలను ప్రభవింపచేయడానికి, తీసుకున్న చర్యలపై ఒక వివరణాత్మక నివేదికను, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ద్వారా ప్రతి సభ్యరాజ్యము సంఘము సమర్పించాలి. ఒడంబడిక ప్రతిపాదించిన రెండు సంవత్సరముల లోపల ఆయా సభ్యరాజ్యం తనకు సంబందించిన విషయం మేరకు సాధించిన ప్రగతి పై సదరు నివేదికను సమర్పించాలి.

2. ఆ తరువాత, సభ్యరాజ్యాలు తదనంతర నివేదికలను కనీసం ప్రతి నాలుగేళ్ళకు ఒకసారి మరియు సంఘము అభ్యర్థించినప్పుడు సమర్పించాలి.

3. నివేదికలలోని విషయాలకు వర్తించే ఎటువంటి మార్గదర్శకాలనైనా సంఘము నిర్ణయించుకోవచ్చును.

4. సంఘము తన మొదటి నివేదికను వివరణాత్మకంగా సమర్పించిన సభ్యరాజ్యం తన తదనంతర నివేదికలలో గతంలో అందించిన సమాచారాన్ని పునరావృతం చేయనవసరం లేదు. సంఘానికి నివేదికలను తయారు చేస్తున్నప్పుడు, ప్రస్తుత ఒడంబడికలోని 4.3 వ ప్రకరణంలో పొందుపరచిన ప్రయోజనానికి తగిన సావకాశతనివ్వడానికి, బహిరంగ మరియు పారదర్శక విధానంలో సావకాశతతో తయారు చేయబడడాన్ని సభ్యరాజ్యాలు ఆహ్వానించాలి.

5. ప్రస్తుత ఒడంబడికలోని బాద్యతలను నెరవేర్చు స్థాయిని ప్రభావితం చేసే ఖనిజాలు మరియు క్లిష్టతలను నివేదికలు సూచించాలి.

**36 వ ప్రకరణం :- నివేదికల పరిశీలన :**

1. ప్రతి నివేదిక సంఘము చేత పరిగణన పొందుతుంది. సలహాలను మరియు ప్రజాభిప్రాయాలను కలిగియున్న నివేదికను సరియైనదిగా పరిగణిస్తూ సంబందిత సభ్యరాజ్యానికి పంపడం జరుగుతుంది. సంఘం కొరకు ఎంపిక చేసుకొన్న ఏ సమాచారం చేతనైనా సభ్యరాజ్యం స్పందించవచ్చు. ప్రస్తుత ఒడంబడిక అమలుకు సంబందించిన తదుపరి సమాచారం కొరకు సభ్యరాజ్యాలను సంఘము అభ్యర్థించవచ్చును.

2. నిర్ణీత గడువులోగా ఏదేని సభ్యరాజ్యం తన నివేదికను ఉద్దేశ్యపూర్వకంగా సమర్పించకపోతే సదరు సభ్యరాజ్యాన్ని ప్రస్థుత ఒడంబడిక యొక్క అమలు తీరును పరిశీలించాల్సిన అవసరంవున్న సభ్యరాజ్యం గా సంఘము ప్రకటించవచ్చును. అధికారిక ప్రకటన ననుసరించి మూడు నెలలలోపు విశ్వసనీయ సమాచారం మేరకు 'అట్టి పరిశీలనలో పాల్గనవలసిందిగా' సంబంధిత సభ్యరాజ్యాన్ని సంఘము ఆహ్వానించాలి. ఈ ప్రకరణలోని మొదటి పేరాలో కనబరచినవి వర్తించేలాగా సదరు సభ్యరాజ్యం సంబందిత నివేదికను సమర్పించడం ద్వారా స్పందించాలి.

3. నివేదికలను ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి అన్ని రాజ్యాలకూ లభ్యపరచాలి.

4. సభ్యరాజ్యాలు తమ నివేదికలను సరియైనవిగా పరిగణించాలి. వాటిని ఐక్యరాజ్యసమితి యొక్క నైపుణ్యమైన మంత్రాంగాలకు నిధులు మరియు కార్యక్రమాలు లాంటి సంబందిత ఇతర వ్యవస్థలకు పంపిణీ చేయాలి. ఈ క్రమంలో నివేదికలలోని అంశాల కొరకు, సాంకేతిక సలహాలు లేక సహాయాల అవసరాన్ని సూచిస్తూ లేక అభ్యర్థిస్తూ ఆయా విభాగాలను, క్రమ ప్రస్తావన చేయాలి. ఈ సూచనల లేక అభ్యర్థుల మీద సంఘానికి, ఏవేని అభాప్రాయాలు మరియు సిఫారసులు ఉన్నచో వాటితోసహా ఆయా విభాగాలకు పంపాలి.

**37 వ ప్రకరణం :- సభ్యరాజ్యాలు మరియు సంఘము నడుమ సహకారం :**

1. ప్రతి సభ్యరాజ్యమూ సంఘానికి సహకరించాలి మరియు దాని సభ్యుల అధికారిక బాధ్యుల నిర్వహణలో సహాయపడాలి.

2. ప్రస్తుత ఒడంబడిక అమలు కొరకు సభ్యరాజ్యాలు తమ జాతీయ సామర్థ్యాలను విస్తృత పరచుకోవాలి. ఇందుకు గాను సంఘము, సభ్యరాజ్యాలతో తనకు గల బాంధవ్యంతో, వాటి ఉపాయమార్గాలకు అంతర్జాతీయ సహకారంతో సహా, తగిన సహకారమివ్వాలి.

**38 వ ప్రకరణం :- ఇతర వ్యవస్థలతో సంఘుబాంధవ్యం :**

ప్రస్తుత ఒడంబడికను ప్రభావవంతంగా అమలు పరిచే క్రమంలో ఈ ఒడంబడిక నందు ప్రస్థావించిన రంగానికి అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించే దిశగా....

1. విశేషమైన యంత్రాంగాలు మరి ఇతర ఐక్యరాజ్య సమితి అంగాలు, ప్రస్తుత ఒడంబడిక కలిగియున్న విషయాల అమలు వ్యవహారంలో ప్రాతినిధ్యం వహించడానికి, హక్కును కలిగియుంటాయి. ఆ హక్కులు వారి అధికార పరిధికి లోబడి ఉంటాయి. విశేషమైన యంత్రాంగాలు మరియు సంబంధిత ఇతర వ్యవస్థలను, ఒడంబడిక అమలులో నైపుణ్యమైన సలహానందించడానికి తగినవిగా, సంఘము ఆహ్వానించవచ్చును. ఈ ఆహ్వానం వారి వారి అధికార భాద్యతల పరిధికి లోబడి ఉంటుంది. ఒడంబడిక అమలులో నివేదికలను సమర్పించుటకుగాను, సంఘము విశేషమైన యంత్రాంగాలు మరి ఇతర ఐక్యరాజ్యసమితి అంగాలను ఆహ్వానించవచ్చును. ఈ ఆహ్వానం వారి కార్యాచరణ విషయాల పరిధికి లోబడిఉంటుంది.

2. సంఘము తన అధికార బాధ్యతలు నెరవేర్చేందుకు, అంతర్జాతీయ మానవ హక్కుల ఒప్పందాలచే ఏర్పరచబడిన ఇతర సంబంధిత వ్యవస్థలను తగువిధంగా సంప్రదించాలి. వారి యొక్క సంబందిత నివేదనా మార్గదర్శకాలు, సూచనలు మరియు ప్రజాభిప్రాయాలు సుస్థిరమగులాగున మరియు వారి కార్యప్రదర్శనలో నకలీకరణ/ప్రతిత్వ మరియు పునరావృతాలు

నివారింపబడునట్లు తగు దృక్పథాన్ని సంఘము కలిగియుండాలి.

**39 వ ప్రకరణం :- సంఘముచే నివేదిక :**

సంఘము ప్రతి రెండు సంవత్సరములకు, సర్వసభ్య సభకు మరియు ఆర్థిక, సాంఘిక సమితికి తన కార్యకలాపాలపై నివేదికను పంపాలి. సభ్యరాజ్యాల నుండి స్వీకరించిన సమాచారం మరియు నివేదికల పరిశీలన ఆధారంగా, సంఘము తన నివేదికలో, సూచనలు చేయడం మరియుప్రజాభిప్రాయాలతో పాటుగా, సభ్యరాజ్యాల నుండి ఏవైనా అభిప్రాయాలు వ్యక్తీకరింపబడివుంటే వాటిని కూడా సంఘము తన నివేదికలో చేర్చాలి.

**40 వ ప్రకరణం :- సభ్యరాజ్యాల సమావేశం :**

1. ప్రస్తుత ఒడంబడిక అమలుకు సంబంధించి గౌరవంతో, ఏదేనీ విషయానికి సావకాశాన్నిచ్చే క్రమంలో సభ్యరాజ్యాలు క్రమబద్ధంగా, సహచర సభ్యరాజ్యాలతో సమావేశమవుతుండాలి.
2. ప్రస్తుత ఒడంబడిక ప్రతిపాదింపబడిన ఆరు నెలలలోపు, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి సభ్యరాజ్యాల సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. సభ్యరాజ్యాల సమావేశ నిర్ణయానుసారం లేక ద్వైవార్షికంగా తదుపరి సమావేశాలు ఏర్పాటు చేయబడాలి.

**41 వ ప్రకరణం :- స్వీకర్త :**

ప్రస్తుత ఒడంబడికకు, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి స్వీకర్తగా ఉండాలి.

**42 వ ప్రకరణం :- సంతకాలు/సంతకం :**

అన్ని సభ్యరాజ్యాలు మరియు సభ్యరాజ్యాల ప్రాంతీయ సమైక్య సంఘాలు ప్రస్తుత ఒడంబడికపై సంతకం చేయడం కొరకు, న్యూయార్క్ నగరంలోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంనందు ............ తేదీన సంతకం చేయడం కొరకు అందుబాటులో వుంచబడును.

**43 వ ప్రకరణం :- నిబద్ధతకై అంగీకారం :**

ప్రస్తుత ఒడంబడిక పై సంతకాలు చేసిన దేశాలచే ఈ ఒడంబడిక ఆమోదించబడాలి. అలాగే, సంతకాలు చేసిన సభ్యరాజ్యాల ప్రాంతీయ సమైక్య సంఘాలచే సాంప్రదాయక ఆమోదం పొందాలి. సంతకాలు చేయని ఏవేని సభ్యరాజ్యాలు మరియు ప్రాంతీయ సమైక్య సంఘాలు, తమ చట్టబద్ధ ఆమోదం తెలపడానికి వీలుగా, ప్రస్తుత ఒడంబడిక అందుబాటులో ఉండాలి.

**44 వ ప్రకరణం :- ప్రాంతీయ సమైక్య సంఘాలు :**

1. ప్రాంతీయ సమైఖ్య సంఘాలు అనగా ప్రపంచంలోని ఆయా ప్రాంతాలలోని కొన్ని సభ్యరాజ్యాలు, తమ సార్వభౌమత్వానికి భంగం వాటిల్లకుండా ఏకమై కొన్ని లక్ష్యాలను సాధించుకొనేవి. ఈ ఒడంబడికచే పాలించబడి విషయాల యెడల గౌరవంతో వారికి తగిన మేరకు వారి చట్టబద్ధమైన ఆమోదం లేక సాంప్రదాయక ఆమోదాల 'ఉపకరణాల' ను అట్టి సంస్థలు ప్రకటించాలి. వారికి అవసరమైనంత మేరకు సరియైన సవరణలు ఏవైనా ఉన్నచో తదనంతరం వారు స్వీకర్తకు తెలియజేయాలి.
2. ప్రస్తుత ఒడంబడికలోని సభ్యరాజ్యాలకు గల సూచనలు తగిన మేరలో ప్రాంతీయ సమైక్య సంఘాలకూ వర్తిస్తాయి.
3. 45 వ ప్రకరణంలో మొదటి పేరా మరియు 47 వ ప్రకరణంలోని రెండు మరియు మూడవ పేరాల ఉద్దేశాలకై ప్రాంతీయ సమైక్య సంఘం ఎట్టి సాధనములను చేర్చుకొన్ననూ, అవి పరిగణను పొందవు.

**4.** ప్రాంతీయ సమైఖ్య సంఘాలు తమకు కావలసిన విషయాల మేరకు సభ్యరాజ్యాల సమావేశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకొనవచ్చును. ప్రాంతీయ సమైక్య సంఘాలు ఈ ఒడంబడికలో భాగస్తులు కకిదారులు అయినటువంటి తమ సభ్యదేశాల సంఖ్యకు సమానమైన ఓట్లను మాత్రమే కలిగిఉంటాయి. ఒక సంఘము యొక్క సభ్యరాజ్యాలలో ఏదైనా ఒక్కటి తన ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడు సదరు సంఘము తన ఓటు హక్కును వినియోగించుకొనలేదు. ఇదే నియమం సదరు సంఘము యొక్క సభ్యరాజ్యాల యెడలా వర్తిస్తుంది.

**<u>45 వ ప్రకరణం :- ప్రతిపాదన తీరు :</u>**

**1.** ఆమోద సాదనము సమకూర్చినప్పటి నుండి ముప్పైరోజుల తరువాత ప్రస్తుత ఒడంబడిక అమలులోకి వస్తుంది.
**2.** ఒడంబడికకు ప్రతి సభ్యరాజ్యము లేక ప్రాంతీయ సమైక్య సంఘము అంగీకారం, మర్యాద, పూర్తి నిర్ధారణ లేక చట్టబద్ద ఆమోదయుక్త సాధకములు ఇరవయ్యింటితో పాటు, తరువాత ఒడంబడిక అమలు వస్తుంది.

**<u>46 వ ప్రకరణం :- అభ్యంతరాలు :</u>**

**1.** ప్రస్తుత ఒడంబడిక యొక్క లక్ష్యము మరియు ఉద్ధ్యేశాలకు పొసగని అభ్యంతరాలు అనుమతించబడవు.
**2.** ఎప్పుడైనా అభ్యంతరాలు ఉపసహరించుకొనవచ్చును.

**<u>47 వ ప్రకరణం :- సవరణలు :</u>**

**1.** ప్రస్తుత ఒడంబడికకు ఏ సభ్యరాజ్యమైనా సవరణను ప్రతిపాదించి ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శికి సమర్పించవచ్చును. ప్రతిపాదనలపై సావకాశంగా నిర్ణయం తీసుకోవడానికిగానూ, సమావేశమవ్వడానికి సభ్యరాజ్యాలు సముఖంగా ఉంటే ఆ అభ్యర్దనతో కూడిన సదరు సభ్యరాజ్యాల ప్రతిపాదిత సవరణల ప్రకటనను ప్రధాన కార్యదర్శి
అని సభ్యరాజ్యాలకు తెలియజేయాలి. ఆసందర్భంలో అటువంటి సమాచారం తెలియజేయబడిన నాలుగు నెలలలోపు కనీసం మూడింట ఒక వంతుల సభ్యరాజ్యాలు అట్టి సమావేశానికి సుముఖంగా ఉంటే ఐక్యరాజ్యసమితి సానుకూలతను అనుసరించి ప్రదాన కార్యదర్శి సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. ఎన్నిక కొరకు మూడింట రెండు వంతుల ఆధిక్యంలో సభ్యరాజ్యాలు స్వీకరించి సమర్పించే ఏ సవరణయినా సర్వసభ్య సమ్మతి కొరకు ఆ తరువాత అన్ని సభ్యరాజ్యాల అంగీకారం కొరకు ప్రధాన కార్యదర్శి ప్రతిపాదిత సవరణను సర్వసభ్యసభకు సమర్పించాలి.
**2.** మొదటి పేరాకు అనుగుణంగా సవరించబడి అధికారిక అనుమతిని పొందినటువంటి సవరణ అంగీకరించినర మద్దతుదారుల సంఖ్య మూడింట రెండు వంతుల సభ్యరాజ్యాల సంఖ్యకు సమానమయిన తరువాత సవరణ స్వీకారం జరిగిన తేదీ నుండి ముప్పయ్యవ రోజున సదరు సవరణ అమలులోనికి వస్తుంది. ఏ రాజ్యమైనా తన స్వీయ సమ్మతి సాధకాన్ని చేర్చిన ముప్పయ్యవ రోజు నుండి సదరు సభ్యరాజ్యంలో సవరణ అమలులోనికి వస్తుంది. సవరణకు సమ్మతించిన సభ్యరాజ్యాలకు మాత్రమే ఈ సవరణకు బద్ధులై వుంటారు.
**3.** ప్రకరణలు **34,38,39** మరియు **40** లకు మాత్రమే సంబందించిన ఏదేని సవరణ, ఈ ప్రకరణలోని మొదటి పేరాకు అనుగుణంగా, సభ్యరాజ్యాల సమావేశంలో స్వీకరించబడి మరియు ఏకగ్రీవంగా అంగీకరింపబడితే అది అన్ని సభ్యరాజ్యాలలో అమలులోకి వస్తుంది. ఇది కేవలం అంగీకార సాధకాల / అంగీకరించిన మద్దతుదారుల సంఖ్య మూడింట రెండు వంతుల సభ్యరాజ్యాల సంఖ్యకు సమానమయిన తరువాత సవరణ స్వీకారం జరిగిన తేదీ నుండి ముప్పయ్యవ రోజు నుండే అమలులోకి వస్తుంది.

**48 వ ప్రకరణం :- తిరస్కృతి :**

ఏదేని సభ్యరాజ్యం ప్రస్తుత ఒడంబడికపై తన తిరస్కృతిని వ్రాతపూర్వకంగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శికి తెలియజేయాలి. ఐక్యరాజ్య ప్రధాన కార్యదర్శి సదరు తిరస్కృతి ప్రకటనను స్వీకరించిన తేదీ నుండి ఒక సంవత్సరం తరువాత తిరస్కృతి అమలులోనికి వస్తుంది.

**49 వ ప్రకరణం :- సావకాశరూపం :**

ప్రస్తుత ఒడంబడిక యొక్క మూల విషయ సరళమైన రూపంలో లభ్యంగా వుండాలి.

**50 వ ప్రకరణం :- ప్రమాణ సిద్ధమైన రూపాలు :**

ప్రస్తుత ఒడంబడిక యొక్క అరబ్బీ, చినీ, ఆంగ్లము, ఫ్రెంచి, రష్యను మరియు స్పానిష్ భాషల రూపాలు, సమాన ప్రమాణాలను కలిగివుంటాయి.

**Network of persons with disability organisations (NPdO)**

**H. No 16-11-310/14/5/1B, Malakpet, Hyderbad - 36,**

**Tel: 09440360507, 9140- 24559294, npdoap@gmail.com, npdo2npdo@yahoo.com**

**Printing of this convention passes through many stages Translating composing, proof reading, printing etc. We try our level best to make the convention errorfree. If any mistakes has inadvertentity crept in. We regret it and would be deeply indebted to those who print it out. We do not take any legal responsibility.**